AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 149 | శనివారం 20, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయ నుంది.



2 లో..

కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై అస్సాంలో కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి యాత్ర రూట్స్‌లో మార్పులు చేయడంతో పోలీసులు.. యాత్ర నిర్వాహకుడు కేబీ బైజుపై కేసు నమోదు చేశారు.



2 లో..



2లో

## తెలంగాణ గుల్ల అంటూ

# అబద్ధపు ప్రచారం

- శ్వేతపత్రాలకు ధీటుగా స్వేదపత్రాలు ఇచ్చాం
- పాలమూరుకు జాతీయ హోదా సాధించలేకపోయారు
- కెసిఆర్ వుండి వుంటే ఆదానీ వచ్చేవారా
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మంత్రి కెటిఆర్ విమర్శలు



## థేమ్స్ తరహాలో

# మూసీ ప్రక్షాళన

- లండన్‌లోని థేమ్స్‌ను పరిశీలించిన సిఎం
- థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగనుంది. లండన్ లోని థేమ్స్ నదిని తలపించేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు శుక్రవారం థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో లండన్ లో ఆయన సమావేశమయ్యారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో థేమ్స్ నది పరిరక్షణ, అభివృద్ధిలో ఏర్పడ్డ హార్డిల్స్ పై అడిగి తెలుసుకున్నారు. దావోస్ నుంచి లండన్ చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పర్యటించారు. మూసీ నదిపై హైదరాబాదు నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానా పూల్ అత్యంత పురాతనమైనది. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశస్తుడైన ఇబ్రహీం కుతుబ్ షా 1578 లో నిర్మించాడు. ఈ వంతెన ఇప్పటికీ వాడుకలో ఉంది. నయాపూల్ వంతెన హైకోర్టు సమీపంలో అఫ్జల్ గంజ్ వద్ద ఉంది. ఇవికాక డబీర్‌పూరా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద కూడా వంతెనలు ఉన్నాయి. హైదరాబాదు నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన పారిశ్రామిక వ్యర్ధ పదార్ధాలను నాలాల్లో వదలడం, గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలో మురికినీరును మూసీనదిలోకి వదలడంతో మూసీ ఒక మురికి కాలువగా మారింది. ప్రతిరోజూ జంటనగరాల నుంచి వెలువడుతున్న 350 మిలియన్ లీటర్ల మురికినీరు, పారిశ్రామిక వ్యర్ధ పదార్ధాలు నదిలో కలుస్తున్నవని అంచనా. లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో మూసీ నదిని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయడం ద్వారా నగర సుందరీకరణతో పాటు కాలుష్యం కోరల నుంచి హైదరాబాద్ ను బయట పడేయొచ్చని భావిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాము మూసీ అభివృద్ధి కోసం సహకరిస్తామని వారు తెలిపారు. ఇదిలావుంటే దావోస్ పర్యటనతో పెట్టుబడలను ఆకర్శించడంలో సిఎం రేవంత్ విజయం సాధించారు. పెట్టుబడులను ఆకర్షించటంలో తెలంగాణ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దేశంలోనే మొట్టమొదటి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ వేదికపై ప్రత్యేకతను చాటుకుంది. దావోస్ లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ భారీగా పెట్టుబడులకు తమ ఆసక్తి ప్రదర్శించాయి.

# పొంగులేటికి చిన్న పత్రికల గోడు



## చిన్న పత్రికలకు జీవం పోయండి







**హైదరాబాద్, అక్షిత ప్రధాన ప్రతినిధి :**

ఏళ్ళతరబడి పెండింగ్ లో ఉన్న చిన్న పత్రికల సమస్యల సమహారాన్ని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తెలంగాణ చిన్న మధ్య తరహా పత్రికల మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాస్ మాతంగి, గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదీన%శీ%, ప్రధాన కార్యదర్శి షేక్ అహమ్మద్ అలీ, వేమిరెడ్డి సుభాష్ రెడ్డిల బృందం తమ గోడుగా కూడిన వినతి పత్రాన్ని అందించింది. చిన్న మధ్య తరహా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనల బిల్లులు ఏడాదిన్నర కాలంగా ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్నాయని, ఆయా బిల్లులను వెంటనే విడుదల చేసి చిన్న పత్రికల మనుగడకు ఊపిరి ఊదాలని కోరారు. ఆరేళ్లు 2018నుంచి అఫ్ గ్రేడ్ ప్రక్రియ కోసం ఎదురు చూస్తున్నామని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు... మిగతా 2లో



# మూడు దశబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాటం

## ఎస్సీ వర్గకరణకు మందకృష్ణ అలుపెరగని పోరు

## కమిటీ ఏర్పాటుతో సమస్యకు దక్కనున్న పరిష్కారం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయ నుంది. దీంతో దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని మందకృష్ణ మాదిగా అన్నారు. ఈ మేరకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే



షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీ నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లకు ఇప్పుడు కమిటీ ఏర్పాటు అయింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం పోరాడుతోంది. దీన్ని మందక్రిష్ణ మాదిగ ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని హైదరాబాద్ సభలో మోదీ హామీ ఇచ్చారు. ఈ పక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించ డానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. మాదిగలు తెలుగు రాష్టాల్రైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోంది.రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం అందులో పలు కీలకమైన శాఖలకు స్థానం కల్పించింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజిన శాఖ కార్యదర్శులను భాగం చేసింది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ఆదేశాల మేరకు త్వరగా రిపోర్టు ఇవ్వడానికి సమాయత్తమైన కమిటీ.. ఈ నెల 22న తొలిసారిగా సమావేశం కానుంది. ప్రభుత్వానికి త్వరగా రిపోర్ట్ ఇవ్వడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో సబ్-కేటగిరైజేషన్ పక్రియలో భాగంగా ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని నవంబరు 24నే కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు.

# అసోంలో రాహుల్ న్యాయయాత్ర

## యాత్ర మార్గాలను మళ్లించారని కేసు



గౌహతి,అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై అస్సాంలో కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి యాత్ర రూట్స్‌లో మార్పులు చేయడంతో పోలీసులు.. యాత్ర నిర్వాహకుడు కేబీ బైజుపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం రాహుల్ యాత్ర అస్సాంలోని జోర్హాట్ పట్టణంలో కొనసాగుతోంది. అయితే తాము ముందుగా నిర్దేశిరచిన మార్గంలో కాకుండా వేరే మార్గంలోకి యాత్రను మళ్లించినట్లు అస్సాం పోలీసులు తెలిపారు. చార్ట్‌లో చూపించని మార్గాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు. రూట్‌ను అకస్మాత్తుగా మార్చడం అంతరాయాలకు దారితీసినట్లు తెలిపారు. యాత్ర నిర్వాహకులు, సహ నిర్వాహకులు ట్రాఫిక్ బారికేడ్‌లను బద్దలు కొట్టేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారని ఆరోపించారు. ఈ క్రమంలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసు అధికారిపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. కాగా, 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై కేసు నమోదు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. యాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కాంగ్రెస్‌కు చెందిన అస్సాం ప్రతిపక్ష నేత దేబబ్రత సైకియా మండిపడ్డారు. ట్రాఫిక్ మళ్లింపు దగ్గర పోలీసులెవరూ లేరని చెప్పారు. యాత్ర కోసం తమకు కేటాయించిన మార్గం చాలా ఇరుకుగా ఉందని, జనాలు పెద్ద సంఖ్యలో హాజరవ్వడంతో కొన్ని మీటర్ల పాటు పక్కనున్న దారి గుండా ప్రయాణించాల్సి వచ్చిందని వివరించారు. రాహుల్ న్యాయ్ యాత్ర విజయవంతం అమవుతోందన్న భయంతోనే.. సీఎం హిమంత శర్మ తమ యాత్రకు ఆటంకం కలిగించాలనుకుంటున్నారని ఆరోపించారు.

# పారిశ్రామిక ప్రగతి కోసమే ఆదానీతో ఒప్పందం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగానే పారిశ్రామికవేత్త అదానీని సీఎం రేవంత్ రెడ్డి కలిశారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులు పెట్టేవారు వస్తానంటే వద్దని అంటామా అని ప్రశ్నించారు. దీనికి బిఆర్ఎస్ నేతలు వక్రభాష్యాలు పలుకరుతున్నారని మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..భారాస ప్రభుత్వం ఎన్నో చీకటి జీవోలు ఇచ్చింది. రాష్ట్రం బంగారుప్లళెం కాదు.. అప్పుల కుప్పగా మార్చారు. రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారు. రూ.40 వేల కోట్లు వడ్డీలకే పోతోంది. భాజపా తెచ్చిన ప్రతి బిల్లుకు పార్లమెంటులో భారాస మద్దతు ఇచ్చింది. వారి బంధం ఎలాంటిదో మొన్నటి ఎన్నికల్లో కూడా బయటపడిందన్నారు. బిజెపితో బిఆర్ఎస్ అంటకాగిందే తప్ప కాంగ్రెస్ ఎప్పుడూ బిజెపిని దగ్గరకు రానీయలేదన్నారు. ఇరుపార్టీల స్నేహాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. అందువల్లే రూ.వేల కోట్లు కుమ్మరించినా.. శాసనసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ గెలవలేదన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం అదానిని కలిస్తే తప్పేంటని జూపల్లి న్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్యున్న మైత్రి ప్రజలందరికీ తెలుసునన్నారు. 2018 ఎన్నికలప్పుడు భారాస చాలా హామీలు ఇచ్చి అమలు చేయలేదు. గతంలో విపక్షాలు తెరాసను రెండేళ్ల తర్వాత విమర్శిస్తే.. పసికందును విమర్శిస్తున్నారా అని వాపోయారు. మరి భారాస నేతలు 2 నెలలు కూడా ఎందుకు ఆగలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. అప్పుడే విమర్శలు చేస్తూ..ప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెడుతున్నది ఎవరని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేసింది. మిగతా గ్యారంటీల అమలు కోసమే 'ప్రజాపాలన' నిర్వహించాం. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే మిగతావి అమలు చేస్తాం. లోక్‌సభ ఎన్నికల్లో భారాస తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు భయపడుతున్నారు. భారాసను వీడటానికి ఇప్పటికే చాలా మంది సిద్ధంగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీ ప్రతినిధులే అవిశ్వాసాలు పెడుతున్నారు. గత రెండేళ్లలో కృష్ణా బేసిన్‌లో నిండుగా నీరు ఉన్నప్పటికీ సాగుకు నీళ్లివ్వలేదు. ఈ ఏడాది వర్షాలు లేక నాగార్జునసాగర్‌లో జలాలు అడుగంటిపోయాయి. కృష్ణా బేసిన్‌లో నీరు లేనప్పుడు రెండో పంటకు ఇవ్వడం ఎలా సాధ్యం?' అని జూపల్లి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారు. తమ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చిందని అంటున్నారని బీఆర్ఎస్ తమతో పోటీపడి మరి హామీలు ఇచ్చిందని మరి వాటిని ఎలా అమలు చేసేవారిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పి 2 నెలలు కూడా కాలేదు.. అప్పుడే కేటీఆర్, హరీష్ రావు లు పోటీపడి సమావేశాలు పెడుతున్నారని మంత్రి జూపల్లి విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీ లోకి రావడానికి సిద్దంగా ఉన్నా.. తాము వద్దనుకుంటున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తీర్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందని అన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా నిర్లక్ష్యాన్ని వీడి, జవాబుదారీ తనంతో అత్యంత పారదర్శంకంగా పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి ఆ డాటాను డిజిటలైజ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ప్రాణం తీసిన కాలం చెల్లిన టాబ్లెట్

వికారాబాద్, అక్షిత ప్రతినిధి :

వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో దారుణం జరిగింది. మెడికల్ షాపు యజమాని, ఆర్ఎంపీ డాక్టర్ నిర్వాకంతో లక్ష్మీ (18) అనే యువతి మృతి చెందింది. కాలం చెల్లిన టాబ్లెట్ వేసుకోవడం వల్ల యువతి మరణించింది. స్వల్ప జ్వరంతో ఓ యువతి కుటుంబ సభ్యులు దోమ మండల కేంద్రంలో ఉన్న శివరాం అనే ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. ఆ తర్వాత ఎమ్మారెస్ మెడికల్ షాపులో మందులు తీసుకున్నారు. మెడికల్ షాప్ యజమాని భాస్కర్ కాలం చెల్లిన మందులను ఇచ్చారు. ఈరోజు(జనవరి 19) ఉదయం టా÷-లబెట్ వేసుకున్న యువతి అస్వస్థతకు గురైంది. దీంతో యువతిని వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. యువతిని పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. యువతి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మెడికల్ షాప్ యజమాని, ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని దోమ పోలీసు స్టేషన్ లో యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. యువతి పరిగి మండలం జాఫర్ పల్లిలోని మోడల్ స్కూల్లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుందని.. సంక్రాంతి సెలవులకు సొంత ఊరు పాలెపల్లి ఇంటికి వచ్చి కాలం చెల్లిన మందులకు బలైంది.

# తెలంగాణ గుల్ల అంటూ అబద్ధపు ప్రచారం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ గుల్ల అయ్యిందని గవర్నర్ తమిళిసైతో అబద్దాలు చెప్పించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందుకే రాష్ట్ర అభివృద్ధిపై గణాంకాలు, ఆధారాలతో స్వేదపత్రం విడదల చేశామన్నారు. శుక్రవారం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారని, రుణాలు వసూలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారని దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామన్నారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాదని స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేదాకా విడిచి పెట్టేదేలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్-బిజెపి నాయకుల అసలు రంగు బయటపడుతోందని కెటిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని తిడితే సిఎం రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని ఆయన చురకలంటించారు. కెసిఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మన బలం, మన గళం, గులాబీ జెండా పార్లమెంట్‌లో ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సమిక్ష సమావేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ రోజు జరగనుంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాలు సిద్దిపేట, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతో సమిక్షించారు. ఆరు అసెంబ్లీ సీట్లలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. పార్టీ అభ్యర్థుల విజయంలో మాజీమంత్రి హరీశ్ రావు కీలకపాత్ర పోషించారు. 2018లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఆరు సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. దీంతో మెదక్ లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మెదక్ లోక్ సభ సీటును గెలుచుకుంటామని బీఆర్ఎస్ పార్టీ ధీమాతో ఉంది. పార్లమెంట్ పరిధిలో ఆరు అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు విజయం సాధించారని చెబుతుంది. మెదక్ లోక్ సభ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కేసీఆర్ బరిలోకి దిగకుంటే టికెట్ కోసం నేతలు ప్రయత్నిస్తున్నారు. వంటేరు ప్రతాప్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, శివకుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. సమిక్షలో మాజీమంత్రి హరీశ్ రావు, పార్టీ జనరల్ సెక్రటరీ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

# పొంగులేటికి చిన్న పత్రికల గోడు

## చిన్న పత్రికలకు జీవం పోయండి

మొదటి పేజీ తరువాయి

చిన్న మధ్య తరహా పత్రికల అఫ్ గ్రేడ్ ప్రక్రియ తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో అడహక్ బేసిక్ లో 2020 లో కొన్ని పత్రికలకు ఎంపానల్ మెంట్ జరిగిందని, పూర్తి స్థాయి ఎంపానల్ మెంట్ చేపట్టి, మూడేళ్లుగా నీరీక్షిస్తున్న ఆయా పత్రికలను ఎంపానల్ మెంట్ చేసి ఆదుకోవాలన్నారు. ఐఅండ్ పిఆర్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల 25 రోజుల అటెండెన్స్ ను పరిగణనలోకి తీసుకుని యాడ్ లు ఇస్తున్నప్పటికి వాటికి తోడు మునుపటి మాదిరిగా క్లాసిఫైడ్, ఎల్ ఏ యాడ్ లు ఇవ్వాలని, మ్యాగజైన్స్ కూడా ప్రతినెల యాడ్ లు ఇవ్వాలని మంత్రి దృష్టికి తెచ్చారు. ఐఅండ్ పిఆర్ కమీషనర్ అక్రిడిటేశన్ కార్డులు కల్గిన దిన పత్రికల ఎడిటర్లకు హైదారాబాద్ లో, మ్యాగజైన్స్ ఎడిటర్లకు ఆయా జిల్లాలో ఇళ్ళ స్థలాలిచ్చి జర్నలిస్టులందరికి గూడు కల్పించాలని విన్నవించారు. ఆయా సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ ఆదేశించారు. అనంతరం ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డిని కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రతి నెల రెగ్యులర్ గా ఇచ్చే యాడ్ లను పునరుద్ధరించాలని కోరారు.

### బిల్లులు విడుదలకై భట్టికి వినతి

ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర డిప్యూటి సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుకు వినతి పత్రాన్ని అందించింది. ఏడాదిన్నర కాలంగా ఆర్థిక శాఖలో చిన్న పత్రికల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, తక్షణమే విడుదల చేసి చిన్న పత్రికల జీవం పోయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవరపు యాదయ్య, వేమిరెడ్డి సుభాష్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి కే శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటగిరి చంద్రశేఖర్,ఎండి మక్సూద్,





వీరెల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటి సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డి, టీయు డబ్లూ జే రాష్ట్ర అధ్యక్షులు విరహాత్ అలీలు అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్స్ ను ఆవిష్కరించారు.



# ప్రేమించాలంటూ మైనర్ బాలుడి దాడి

## కత్తిదాడిలో గాయపడ్డ ఇద్దరు అమ్మాయిలు

## భయంతో రైలుపట్టాలపై పడి బాలుడు ఆత్మహత్య

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ప్రేమించాలంటూ అమ్మాయిలను యువకులు వేధింపులకు గురిచేసిన ఘటనలు ఇంకా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కొందరు తాము ప్రేమించామని చెప్పుకుంటూ.. అందుకు నిరాకరించిన అమ్మాయిలపై దాడి చేయడమే కాకుండా.. ఆపై తమ ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నగరంలో చోటు చేసుకుంది. అంబర్‌పేటలో దారుణం జరిగింది. మైనర్ అమ్మాయిపై ఓ బాలుడు కత్తితో దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. అంతేకాకుండా బాలుడు కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమించాలని మైనర్ అమ్మాయిపై బాలుడు కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన మరొక అమ్మాయిపై కూడా బాలుడు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. మైనర్ అమ్మాయిలపై దాడి తర్వాత తీవ్ర భయాందోళనకు గురైన సదరు బాలుడు ఆపై బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యానగర్ రైల్వే ట్రాక్‌పై పడుకుని బాలుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన అమ్మాయిలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

వేములవాడ,అక్షిత ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తులు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మేడారం వెళ్లే భక్తులు ముందుగా రాజన్నకు మొక్కులు సమర్పిస్తారు. ఇక్కడ మొక్కులు తీర్చుకుని మేడారం బయలుదేరుతారు. ఈ క్రమంలో వేములవాడకు భక్తుల రాక పెరిగింది. వేకువజామునే భక్తులు స్నానాలు చేసి, రాజన్నకు ప్రీతికరమైన కోడెమొక్కును చెల్లించారు. పలువురు భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. కాగా, గర్భాలయంలో ఆర్జిత సేవలు, అన్నపూజలను అధికారులు రద్దు చేశారు. స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది.

# మదర్సాలో ఘర్షణ.. ఓ బాలుడు మృతి

రంగారెడ్డి,అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా నార్సింగిలో విషాదం చోటుచేసుకున్నది. నార్సింగి అల్కాపురి కాలనీలో ఉన్న మదర్సాలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. దీంతో బాలుడు మృతిచెందాడు. బీహార్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మదర్సాలో ఉంటున్నారు. గురువారం రాత్రి చిన్న వివాదంలో పన్నేండ్ల మహ్మద్ రకీమ్‌పై తోటి విద్యార్థులు దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో మదర్సా సిబ్బంది రకీమ్‌ను హుటాహుటిన గోల్కొండలోని దవాఖానకు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఓల్వో బస్సు టైరు ఊడి మంటలు

## డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు

మహబూబ్‌నగర్,అక్షిత ప్రతినిధి :

జిల్లాలోని అడ్డాకుల 44వ జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. అడ్డాకుల సబ్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి 44 పై కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న వోల్వో బస్సువేగంగా వెళ్తున్న క్రమంలో టైరు ఊడిపోయి మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తతో బస్సును రోడ్డు పక్కన ఆపి మంటలార్పడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. తృటిలో భారీ ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# వివిధ రకాల మొక్కలతో హరిత ప్రాంగణంగా హనుమకొండ

## జిల్లా కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల పూల మొక్కలతో పాటు, ఆకర్షణీయమైన మొక్కలను ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణంలో మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ పదివేల మొక్కలను నాటి హరిత ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో



ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణ మొత్తం పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉట్టిపడే విధంగా వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని నాటిన మొక్కల సంరక్షణకు ఉద్యాన శాఖఅధికారులు,సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఎప్పుడు పచ్చదనంతో కళకళలాడే



విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి.గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకి మైక్ సెట్ బహుకరణ...



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణిలో అగ్రికల్చర్ ఎంప్లాయిస్ మిత్రులు మునోజు నరేష్, బెజ్జంకి శివకుమార్ , కన్నెబోయిన నరేష్ గార్ల సహాయంతో ప్రాథమిక పాఠశాలలో ప్రతి నిత్యం విద్యార్థులకు ప్రార్థన , ఇతర పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడి ఉన్న మైక్ సెట్ ను స్కూల్ కి బహుకరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. కనక సేన గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న ఊరిలో ఉన్న బడిని ఉన్నంతలో తమ బాధ్యతగా బడికి కావలసిన కనీస సౌకర్యాలు తీర్చడంలో అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యువకులు ముందుకు రావడం అభినందనీయమని ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగాప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం గ్రామ యువకులగా ముందుకు వచ్చి అనేక అవకాశాలు కల్పించుటలో మీ వంతుగా వివిధ రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి , గణేష్ , యోగితా బాలీ, సామాజిక కార్యకర్త వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్,అక్షితబ్యూరో:**

వరంగల్ ఊర్సు బొడ్రాయి కి చెందిన నాగేంద్ర ఎలక్ట్రికల్స్ యజమాని ఆమంచ శ్యామ్ మరణించగా ఈ రోజు ఎంజిఎం మార్చురి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం..వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూలి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకై పనిచేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నెల 15వ తేదిన నుండి వచ్చే నెల ఫిబ్రవరి 14వ తారీఖు నిర్వహింబడే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయబడిరది. రాష్ట్ర రోడ్డు రవాణా విభాగం, పోలీసు అధికారులు, స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్, బులియన్ మర్కెట్, ఇతర వ్యాపార సముదాలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గోన్న ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా గంటకు యాబ్కెకి పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే ఇందులో 19మంది మరణిస్తున్నారని. రోజు రోజుకి వాహనాల సంఖ్య ఘననీయంగా పెరుగడంతో అదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. ఈ ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రమవుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజలు సైతం భాగస్వాములు కావాలని. ఇందుకోసం ముందుస్తూ ప్రణాళిక రూపోందించుకోవాల్సిన అవసరం వుందని, ఇందుకోసం హై స్పీడ్ వాహనాల వినియోగంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదాలపై అవగాన కల్పించాలని, అలాగే అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రిమించడం లాంటి చర్యలకు వాహనదారులు పాల్పడకుండా కళాశాల విధ్యార్థులతో పాటు, ప్రజలకు అవగాహన తరగతులను నిర్వహించాలని, రోడ్డు



ప్రమాదాల నివారణకై జాతీయ, స్టేట్ ప్రధాన రోడ్డు మార్గాలను కలిపే రోడ్లకు అనుసంధానమైన గ్రామాల్లో రోడ్ద సేఫ్టీ కమీటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాలను శాతాన్ని తగ్గించగలమని. ప్యాసింజర్ వాహనాలదారుల్లో మార్పు వచ్చే సంబంధిత అధికారులు తగు చర్యలుతీసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్ సెఫ్టీ విభాగానికి చెందిన ఇన్స్‌స్పెక్టర్ రవి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులు పలుసూచనలు చేసారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై రవాణా శాఖ రూపోందించిన వాల్‌పోస్టర్లు కరప్రతాలను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. సమావేశంలో జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ అఫీసర్ పురుషోత్తం, ఆర్టీఓ రంగరావు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, యం.వి.ఐలు రమేష్ రాథోడ్,రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, బిలియన్ మార్కెట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌తో ఇతర వ్యాపారస్తులు పాల్గోన్నారు.

## ఆత్మకూరు నిరుకుల్ల క్రాస్ వద్ద డీజిల్ ట్యాంకర్ ఆర్టీసీ బస్సు డీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ములుగు,హనుమకొండ జాతీయ రహదారి పై ఢీకొన్న ఆర్టీసీ బస్సు,డీజిల్ ట్యాంకర్ ఘటన. ఘటన స్థలంలో గాయపడ్డ ఎనిమిది మంది బాధితులను ఎంజీఎం కి తరలింపుఎంజీఎం లో చికిత్స పొందుతున్న బాధితులు 8 మందికి స్వల్ప గాయాలు ఎంజీఎం లో చికిత్స పొందుతున్న బాధితులు.


## సకాలంలో వివాహ యోగం పొంది అరిష్టాలు నివారణకు కాత్యాయిని వ్రతం





**వరంగల్, అక్షిత బ్యూరో:**

శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయము లో శుక్రవారం ప్రస్తుతకాలమానం లో అమ్మాయిలకు, అబ్బాయి లకు వివాహం అనేది గ్రహచార రీత్యా చాల అవస్థలు పడుతున్న దృష్ట్యా శాస్త్ర,పురాణ ఇతిహాసం లో చెప్పిన విధంగా సకాలం లో వివాహం యోగమును పొందడానికై కాత్యాయని వ్రతాన్ని ఆరు,ఏడు మంగళవారాలు శుక్రవారాలు వ్రతం ఆచరించి చివరి వారం ఉద్యాపనతో వ్రత విధివిధానాన్ని గౌరిదేవికి పరమేశ్వరుడి వివరించిన విషయాన్ని సూతమహర్షి ద్వార భూలోకానికి అందించిన విషయం విదితమేకావున ప్రస్తుతం లో ఇరువురికి అబ్బాయలకు, అమ్మాయిలకు వివాహం కోసం దేవాలయము లో కుప్పా సూరావధానులు,శరత్ చంద్ర ఘనపాఠి,షణ్ముఖ పద్మనాభ అవధాని ల ఆధ్వర్యం లో పలువురు భక్తులు కాత్యాయని వ్రతం లో పాల్గోన్నారు. వీరికి దేవాలయ వంశపారం పర్య అర్చకులు నాగిళ్ళ శంకర్ శర్మ వ్రతవైభవాన్ని అమ్మవారి ఆశీస్సులను అందజేసారు



## మిర్చి కొనుగోలులో రైతులను ట్రేడర్లు మోసం చేస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. కలెక్టర్ శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది, ఎంత ధర వస్తుంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కెటింగ్ సంచాలకులు ఉన్నతాధికారులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కీ వచ్చి మిర్చి ధర విషయమై చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలకు జరిమానా- ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మోటారు వాహనాల చట్టం యొక్క నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపి సారంగపాణి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తో లైసెన్సు,నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నామని తెలిపారు. ఆనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తునట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని నంబర్ ప్లేట్ లేకున్నా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. స్టైల్ వెరైటీ ఫ్యాషన్ పేర్లతో తమ బైక్‌లకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు సైలెన్సర్స్ బిగించే మెకెనిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు స్థానికులు భయబ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని సయయాల్లో కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులను కల్పించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ట్రాఫిక్ సిఐ ఆశోక్ ఎస్సై రవి పాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### -హాజరైన వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్


**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైరాలోని మసీదు రోడ్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయసు నుంచి విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ వాహనం మీదనుంచి అయినా వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపు మాత్రమే వెళ్లాలన్నారు. మూల మలుపుల వద్ద ముందు వెళ్తున్న వాహనాలను దాటించేందుకు ప్రయత్నించొద్దన్నారు. రోడ్డు భద్రతలపై మీరు తల్లిదండ్రులకు చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. మానవ తప్పిదాల వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా నడపాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు అందరితో కలిసి రోడ్డు నియమాల పట్ల రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు బాబురావు సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# జిడిపిలో వ్యవసాయం ఎక్కడుంది?




మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో బ్యాంకు రుణాలు చెల్లించలేని పది మంది రైతులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారు. "తీసుకున్న అప్పు చెల్లించలేకపోవడంతో బ్యాంకులు మాకు నోటీసు ఇచ్చాయి. తిరిగి కట్టడానికి మా దగ్గర ఒక్క పైసా కూడా లేదు. కాబట్టి, అప్పు తీర్చడానికి మేం మా శరీర భాగాలను అమ్మడానికి సిద్ధంగా ఉన్నాం" (ఒక్కో అవయవం ధరను ఇలా ప్రకటించారు:లివర్-రూ.90,000, కిడ్నీ-రూ.70,000, కన్ను-రూ.25,000).బడా కార్పొరేట్లు పదేళ్లుగా బకాయిపడిన రూ.15 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు మాఫీ చేసిన దేశంలో పేద రైతులు తమ అవయవాలను అమ్ముకుని అప్పులు తీర్చుకోవడం తప్ప మరో మార్గం లేదని ప్రకటించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు చేసిన ఈ ప్రకటన భారతీయ వ్యవసాయ-గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విషాద చిత్రాన్ని వెల్లడిస్తుంది. ఇదిలా ఉండగా, దేశంలో వ్యవసాయ వృద్ధి ఎనిమిదేళ్లలో అత్యంత దారుణంగా క్షీణిస్తున్నదని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) గత వారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఎన్ఎస్ఓ ప్రాథమిక అంచనా ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) వ్యవసాయ రంగంలో వృద్ధి 1.8 శాతం మాత్రమే. దీనికి ముందు 2015-16లో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అప్పుడు వృద్ధి 0.6 శాతం మాత్రమే. 2022-23లో 4 శాతం ఉన్న వృద్ధి ఇప్పుడు సగానికి తగ్గింది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ రిపోర్ట్ (జనవరి 6) ప్రచురించిన మరుసటి రోజు వెలువడిన బిజినెస్ స్టాండర్డ్ కథనం, జనవరి 10 'హిందూ' సంపాదకీయం వ్యవసాయంలో క్షీణత గురించి నొక్కిచెప్పాయి. జిడిపి లోనే, వాణిజ్యం, హోటల్, రవాణా, కమ్యూనికేషన్ కూడా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే క్షీణించాయి. వీటన్నింటిలో గత సంవత్సరం 14 శాతం వృద్ధి ఉంటే, ఈసారి అది 6.3 శాతానికి పడిపోయింది. ఉపాధి అందుబాటులో ఉన్న అన్ని రంగాల్లో వృద్ధి తక్కువగా ఉంది.దేశంలోని శ్రామిక శక్తిలో 47 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నారు. దాదాపు 70 శాతం గ్రామీణ కుటుంబాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. మరో అంచనా ప్రకారం జనాభాలో దాదాపు సగం మంది (70 కోట్లు) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ ప్రస్తుతం రైతులు వ్యవసాయ కూలీలుగా, కాంట్రాక్టు కూలీలుగా మారుతున్నారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మోడీ పాలన పూర్తిగా విస్మరించిందని పతనానికి సంబంధించిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాని, ఉత్పత్తి ఖర్చులకు తగిన మద్దతునిచ్చేందుకు గాని ఎలాంటి చర్యలూ లేవు. ఎం.ఎస్.స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం ఉత్పత్తి వ్యయంలో యాభై శాతం కలిపితే కనీస మద్దతు ధర. దీన్ని చట్టబద్ధంగా నిర్ధారించాలన్నది ఏడాది పాటు సాగిన రైతాంగ సమ్మె ప్రధాన డిమాండ్. అది ఇంకా అమలు కాలేదు. 2023-24లో వివిధ రంగాలకు మొత్తం బడ్జెట్ కేటాయింపులు రూ.45 లక్షల కోట్లు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.1.25 లక్షల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో 2.8 శాతం మాత్రమే. వ్యవసాయానికి ఇంత తక్కువ కేటాయింపులు జరగడం చూస్తుంటే సామాన్య రైతులు వ్యవసాయాన్ని వదిలేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని స్పష్టమవుతోంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఇసిడి) 54 దేశాలలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వ్యవసాయానికి బడ్జెట్ మద్దతు లేని దేశం భారతదేశం. 1991 నుండి భారతదేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల తీవ్ర ప్రభావం వ్యవసాయంపైన ఉంది. వ్యవసాయ రంగంలో ఎక్కడ చూసినా రుణాలు అందక, తీసుకున్న అప్పులు తీర్చలేక, వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకుని, తమ ఉత్పత్తులకు తగిన ధర లభించక జీవనం సాగిస్తున్న దయనీయ పరిస్థితి మనకు కనిపిస్తుంది. మూడు దశాబ్దాల్లో మూడు లక్షల మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారు. 1991 నుంచి 2011 మధ్య కాలంలో కోటిన్నర మంది రైతులు వ్యవసాయాన్ని వదులుకున్నారు. దాదాపు పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలోనే 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అంచనాలు). 2021లో 10,881 మంది, 2022లో 11,290 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రయివేటు బీమా కంపెనీలకు కోట్లకు పడగలెత్తే మార్గంగా మారింది. 2019లో ప్రకటించిన పి.ఎం కిసాన్ సమ్మాన్ పథకం, రైతులకు సంవత్సరానికి రూ.6,000 అందజేస్తుంది. ఇది కొంతమందికి మాత్రమే అందుబాటులో ఉంది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయం వాటా 1991లో 35 శాతం ఉండగా 2022-23 నాటికి 15 శాతానికి తగ్గిందని ప్రభుత్వమే ఇటీవల పార్లమెంటుకు తెలియజేసింది. దీన్నిబట్టి చూస్తే వ్యవసాయానికి తగిన ప్రాధాన్యం లేదని స్పష్టమవుతోంది. ఆర్థిక సర్వే 2016 ప్రకారం, 17 రాష్ట్రాల్లో వ్యవసాయ కుటుంబాల సగటు వార్షిక ఆదాయం రూ.20,000. అంటే నెలకు రూ.1700. రైతుల ఆదాయం వెనక్కు వెళ్లింది తప్ప ఏమాత్రం ముందుకు సాగలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ ప్రకటించారు మరి!వ్యవసాయ రంగంలోని వాస్తవాలను దాచి పెడుతున్నారని, ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిరోజూ ఊదరగొడుతున్నారు. దేశానికి తిండి పెట్టే అట్టడుగు వర్గాల రైతుల పట్ల వారికి దయ, ప్రేమ లేదు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు సాగిన రైతుల సమ్మెను అనివార్య పరిస్థితులలో ముగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. మనందరికీ అన్నం పెట్టే రైతుపై మృత్యుపాశం విసిరేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించింది. పోరాటమే రైతు ముందున్న ఏకైక మార్గం. గణతంత్ర దినోత్సవమైన జనవరి 26న జిల్లా స్థాయిలో దేశవ్యాప్తంగా చేయనున్న ట్రాక్టర్ ర్యాలీలు కొత్త పోరాటాలకు నాంది కానున్నాయి.

## నకిలీ పాస్‌పోర్టుల తయారీదారులపై దాడి

### కోరుట్లలో పలువురు ఏజెంట్ల ఇళ్లల్లో సోదాలు

**కోరుట్ల, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కోరుట్లలో శుక్రవారం హైదరాబాద్ సీఐడీ అధికారులు పలువురు పాస్‌పోర్టు ఏజెంట్‌ల ఇళ్లపై దాడులు నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు కోరుట్లకు చేరుకున్న సీఐడీ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక పోలీసుల సాయంతో ముగ్గురు పాస్‌పోర్ట్ ఏజెంట్ల ఇళ్లలో సోదాలు చేశారు. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో కోరుట్లకు చెందిన ముగ్గురు పాస్‌పోర్టు ఏజెంట్లపై నమోదైన కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా అధికారులు వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారుల సోదాల్లో పలు నకిలీ పాస్‌పోర్ట్‌లు, పాస్‌పోర్ట్ మార్ఫింగ్‌కు సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పట్టణానికి చెందిన ముగ్గురు పాస్‌పోర్టు ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాల్లో సీఐడీ డీఎస్పీలు నందిరామ్, సంపత్, వెంకటేశ్వర్లు, రవీందర్, పది మంది సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్యపై విపక్షాల రాజకీయం ఆపాలి

**మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అయోధ్యను విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. భారత జాతికి ప్రతిపక్ష పార్టీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 22న సగం రోజు సెలవు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజల మనోభావాలను తెలుసుకోవాలన్నారు. 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవప్రదంగా అయోధ్య రాముడికి పంపించే కానుకలను సిద్ధం చేయాలని బీజేపీ నేత సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌కు ఎందుకు పోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. అదానీ, అంబానీలను తిడుతూ మరోవైపు ఆయనతోనే మీటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారని... ప్రజలందరూ ఈ అంశాన్ని గమనించాలన్నారు. గతంలో కేటీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పిన రూ.20వేల కోట్లకు పైగా పెట్టుబడులు ఏమయ్యాయని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు

# రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు

### యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాభివృద్ధి న్యాక్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి




**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాలు అందించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. దీంతో శిక్షణ పొందిన వారు ఆయా రంగాల్లో ఉపాధి, ఉద్యోగాలు పొందుతారని అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొత్తగూడలోని నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ క్యాంపస్ లో నిర్వహించిన 45వ న్యాక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి న్యాక్ వైస్ చైర్మన్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఫ్యూచర్ కన్స్ట్రక్షన్ అకాడమితోపాటు స్కిల్ డెవలప్ మెంట్ సెక్టార్స్, ఓల్డ్ డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేయాలంటుకొంటున్నామని తెలిపారు. అలాగే, కన్స్ట్రక్షన్ యూనివర్సిటీ ప్రపోజల్ కూడా వుందని.. దీనిపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో 10వేల మందికి టీఎస్సీ ద్వారా ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు. ఒకేషనల్, పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీల వారికి టెక్నికల్‌గా సపోర్ట్ చేయడం కోసం సుదీర్ఘంగా చర్చించామన్నారు. న్యాక్ ప్రాపర్టీ మిస్ యూజ్ అవ్వకుండా, లీజ్ తీసుకున్నవారు ప్రాపర్ గా ఉపయోగించుకునే విధంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దుబాయ్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని.. దుబాయ్ కంపెనీతో ఎలాంటి ఎంవోయూ కాలేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటుపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందులో కమర్షియల్ యాక్టివిటీస్ జరిగితే చర్యలు తీసుకుంటామని.. ఓన్లీ ట్రైనింగ్ సెంటర్ పర్పస్ గా ట్రైనింగ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంతో ప్రతీ సంవత్సరం రెండు లక్షల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిరుద్యోగుల కోసం మండలానికొక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా మొదటిగా మహబూబ్ నగర్ లేదా నల్గొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనుకొంటున్నామని మంత్రి వెంకట్ రెడ్డి చెప్పారు.



## రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం

### రాష్ట్రప్రభుత్వానికి సుప్రీంలో చుక్కెదురు

### అమ్మకాలను సాగించడంపై స్టే విధించిన సుప్రీం

**న్యూఢిల్లీ,**

విశాఖలోని రామానాయుడు భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ రామానాయుడు స్టూడియో భూములను లేఅవుట్ చేసి విక్రయించడంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. 2003 సెప్టెంబర్ 13న ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకు ఈ భూములను ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. కాగా రామానాయుడు స్టూడియోకు 2003లో సినీ అవసరాలకు వినియోగించేందుకు నాటి ప్రభుత్వం 35 ఎకరాల భూమి కేటాయించింది. అయితే స్టూడియోకు కేటాయించిన భూమిని కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ చేసి ఇతర కార్యకలాపాలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆదేశాలను విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో సవాలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా హైకోర్టు కేసు కొట్టివేయడంతో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ూమకృష్ణబాబు పిటిషన్‌పై జస్టిస్ అభయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. భూమి ఎందుకు కేటాయించారు? ప్రస్తుతం లేఅవుట్ వేశారా?, కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. విశాఖలో సినీ స్టూడియో నిర్మాణానికి భూములు కేటాయించారని, అందుకు అనుగుణంగా అక్కడ ఎలాంటి పనులు చేపట్టకుండా లేఅవుట్ వేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచారని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. దీంతో ప్రభుత్వం 2003లో కేటాయించిన అవసరాలు మినహా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టవద్దని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది మార్చి 11లోగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఇతర ప్రతివాదులకు నోటీసులు పంపించింది.

## 22న సెలవు ప్రకటించాలి: విష్ణు

**విశాఖపట్నం,**

దేశమంతా అయోధ్య రామ మందిర ప్రారంభ వేడుక చేసుకుంటోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 22న రామమందిరం ప్రారంభోత్సవానికి అనేక రాష్ట్రాలు సెలవులు ప్రకటించారని... కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హిందువుల మనోభావాలు కాపాడవలసిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్‌కు ఉందన్నారు. 22న తప్పనిసరిగా సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.రెండు నెలల తర్వాత వైసీపీ అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు 17 సీట్లు కూడా రావని.. వైసీపీ పార్టీ నామరూపాలు లేకుండా పోయే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రంలో ప్రజల నుంచి దోచుకున్న సొత్తుతో ఎన్నికలకు పోటీ చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ఏరులై పారుతోందన్నారు. రాష్ట్రంలో దొంగ ఓట్లపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రం సమర్పించామన్నారు. 2024 సాధారణ ఎన్నికలలో 110 స్థానాల్లో తిరుపతి తరహా కుట్రకు జగన్ సిద్ధంగా ఉన్నారని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు.

# అయోధ్య తవ్వకాల్లో అరుదైన చరిత్ర

అది 2003 మే నెల. నేను ఔట్‌లుక్‌లో జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న రోజులవి. ఫైజాబాద్ (ప్రస్తుత అయోధ్య)కు చెందిన ఓ బంధువు నుంచి ఫోన్ వచ్చింది. 'వివాదాస్పద బాబ్రీ మసీదు ప్రాంగణంలో ఏఎస్ఐ నేతృత్వంలో తవ్వకాలు జరుగుతున్నాయి. ఆ తవ్వకాల్లో ఏం బయటపడుతున్నదో మీకు తెలుసుకోవాలని ఉందా?' అని ఆయన అడిగారు. వెంటనే యాజమాన్యంతో మాట్లాడి లక్నోకు బయల్దేరాను. అక్కడినుంచి అయోధ్యకు చేరుకున్నా.బాబ్రీ మసీదు నిర్మించకముందు వివాదాస్పద ప్రాంగణంలో రామమందిరానికి సంబంధించిన ఆనవాళ్లున్నా యో? లేదో తేల్చాలని అలహాబాద్ హైకోర్టు అదే ఏడాది మార్చిలో ఏఎస్ఐను ఆదేశించింది. అప్పటినుంచి అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్కడ ఫొటోలు తీయడం నిషిద్ధం. అందుకే కెమెరా ఉండే ఫోన్‌తో చిత్రీకరించాలనుకున్నా. అప్పట్లో అది చాలా ఖరీదు. భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఫోన్ లోపలికి తీసుకెళ్లేందుకు వీలుకాలేదు. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని



ఏఎస్ఐ 4 %ఇ% 4 మీటర్లు ఉండే కందకాలుగా విభజించింది. రెండు కందకాల మధ్య ఒక మీటరు దూరం ఉన్నది.అక్కడేం జరుగుతున్నదో ప్రజలకు తెలియనివ్వడం లేదు. పర్యవేక్షకులు ప్రత్యేకమైన ద్వారం నుంచి లోపలికి వెళ్తున్నారు. రామ్ లల్లాను చూసేందుకు వెళ్తున్న భక్తుల కోసం తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం మధ్యలో నుంచి ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటుచేశారు. చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో భక్తులకు తెలియకుండా పై నుంచి కింది వరకు ఇనుప గ్రిల్స్‌తో పాటు పరదాలు కట్టారు. భక్తులతో పాటు నేనూ లోపలికి వెళ్లాను. ఆ కారిడార్‌లో నిలబడి పరదాల వెనుక ఏం జరుగుతున్నదోనని గమనిస్తున్నాను. '245, 175, 160'.. అంటూ కూలీలు అరుస్తున్నారు. ఏం జరుగుతున్నదో తెలుసుకోవాలన్న కుతూహలం మరింత ఎక్కువైంది. రెండు పరదాలను కలుపుతున్న కుట్లను విప్పదీశాను. ఆ సమయంలో నన్ను పోలీసులు చూస్తే కచ్చితంగా అరెస్టు చేస్తారని నాకు తెలుసు. నా గుండె వేగంగా కొట్టుకుంటున్నది. అయినప్పటికీ నేను చేస్తున్న పని ఆపలేదు. కోట్ల మంది భారతీయుల ఆశలు, శతాబ్దాలుగా దాగి ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు అక్కడివారంతా ప్రయత్నిస్తున్నారు. పోలీసులు ఎప్పుడు వచ్చేస్తారో తెలియడం లేదు. ఒకటి, రెండు నిమిషాలకు మించి సమయం లేదని మాత్రం తెలుస్తున్నది. అయినా ఆ టన్నెల్‌లో సుమారు గంట పాటు ఉన్నాను. ఎవరూ చూడనప్పుడు పరదాల వెనుక నుంచి చూస్తున్నా. కొద్దిసేపటికి పురాతన కాలం నాటి మెట్లను వాళ్లు వెలికితీశారు. నల్లటి రంగులతో ఉన్న చాలాపెద్ద గోళాకారం లాంటి ఆకృతి కనబడ్డది. దాన్ని గమనిస్తే గతంలో అక్కడ యజ్ఞయాగాదులు చేసినట్టనిపించింది. బాబ్రీ మసీదు కింద మసీదును మించిన ఓ నిర్మాణం ఉందనడం లో సందేహం లేదని నాకర్థమైంది. కానీ, అది గుడినా? ప్యాలెసా? అనేది కచ్చితంగా చెప్పలేను. అక్కడ మాత్రం ఏదో నిర్మాణం ఉందని గట్టిగా చెప్పగలను.

తర్వాతి రోజు ఉదయాన్నే కొంతమంది స్థానికులను కలిశా. రామమందిరం స్కేల్ మోడల్‌నూ చూశాను. జనవరి 22న ఆవిష్కరించనున్న ఆలయానికి భిన్నంగా ఉందది. చెక్కిన రాతిస్తంభాలు, రాతి పలకలు తదితర నిర్మాణ సామగ్రి ఉన్న యార్డును సందర్శించాను. 'అనుమతి వస్తే రేయింబవళ్లు కష్టపడి ఆలయం నిర్మిస్తామని' కొంతమంది యువకులు నాతో చెప్పారు. 'అయోధ్యను కొంతమంది పవిత్రస్థలంగానే చూస్తారు. కానీ, ఇది యోధుల నగరం. లక్ష్మణ్ ఖిల్లా, హనుమాన్ గఢీ, చోటీ చావ్నీ తదితర ప్రదేశాలు ఇక్కడే ఉన్నాయి. క్షత్రియ ధర్మం ఇక్కడే ఉన్నది' అని ఒకతను నాతో చెప్పారు.ఆ తర్వాత 1949లో రామ్ లల్లాను బాబ్రీ మసీదు సెంట్రల్ డోమ్ కింద ప్రతిష్ఠించిన వారిలో ఒకరిగా చెప్పుకుంటున్న వ్యక్తిని కలిశా. ఈ ఘటన తర్వాత వివాదాస్పద ప్రాంగణాన్ని మూసివేశారు. అనంతరం షా బానో ఉదంతం జరిగాక.. హిందువుల మనోభావాలను శాంతింపజేసేందుకు రాజీవ్‌గాంధీ హయాంలో గేట్లు తెరిచారు.చరిత్రకారులు, న్యాయవాదులు, పర్యవేక్షకులను కలిశా. వారి సాయంతో అక్కడ ఉండే నిర్మాణానికి సంబంధించిన రఫ్ మ్యాప్‌ను తయారుచేశాను. దాన్ని ప్రచురించగా అది సంచలనంగా మారింది. ఆ తర్వాత జాతీయ మీడియాతో పాటు యూపీ మీడియా కూడా ఏఎస్ఐ కార్యకలాపాలను ప్రచురించాయి. నేను రాసినదంతా స్థానిక జర్నలిస్టులకు తెలిసిందే. కానీ, ఆ విషయాలను వారు పట్టించుకోలేదు. స్థానికంగా తెలిసిన విషయాన్నే జాతీయస్థాయిలో నేను వెలుగులోకి తీసుకువచ్చా. బాబ్రీ మసీదు కింద ఉన్నది గుడేనని నేను ఎన్నడూ చెప్పలేదు. కానీ, నేను రాసిన ప్రతి అక్షరం నిజమేనని.. ఆరు నెలల తర్వాత ఏఎస్ఐ విడుదల చేసిన నివేదికలో తేలింది.పెద్ద పెద్ద కందకాలు, పదుల సంఖ్యలో పర్యవేక్షకులు, పోలీసుల పహారాలో వందలాది కూలీలుచేతిలో పలుగు, పార పట్టుకొని తవ్వుతున్నారు. ఏ చిన్న వస్తువు దొరికినా దాన్ని భద్రపరుస్తున్నారు. ఫొటోలు, వీడియోలు తీస్తున్నారు. 'ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ)' బృందం, పర్యవేక్షకులు, న్యాయవాదులను మాత్రమే అనుమతిస్తున్నారు. అది కూడా అలహాబాద్ హైకోర్టు జారీచేసిన పాసులుంటేనే. ఇదంతా ఏమిటనుకుంటున్నారా? నేడు అయోధ్య రామమందిరం నిర్మితమైన ప్రాంగణంలో.. ఒకప్పుడు ఏఎస్ఐ తవ్వకాలు జరిపిన నాటి జ్ఞాపకం.

# ఈ విజయాలపై మౌనమేల?



రాజకీయానికి, రాజనీతిజ్ఞతకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుం ది. మొదటిది తాత్కాలికమైంది. రెండోది దీర్ఘకాలికమైంది. మన రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఎక్కువ రోజులేం కాలేదు. ఇప్పటికీ రాష్ట్రానికి గుర్తింపులు, అవార్డులు వస్తూనే ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఇంకా పూర్తిగా కుదురుకోనేలేదు. ఇచ్చిన హామీలు ఎలా అమలు చేయాలా అని మల్లగుల్లాలు పడుతూనే ఉన్నది. నిధుల సమస్యపై సన్నాయినొక్కులు నొక్కుతూనే ఉన్నది. ఒక్క ముక్కలో చెప్పాలంటే పరిపాలన ఇంకా గాడిలో పడనే లేదన్న మాట. ఈ నేపథ్యంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిపై ప్రశంసలు కురుస్తుంటే ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు చూసీచూడనట్టు వ్యవహరించడం చర్చాంశమైంది. జనవరి మొదటివారంలో, అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సుమారు నెల రోజులకు కేంద్రం నుంచి ఓ ప్రశంసాత్మక నివేదిక వెలువడింది. ఇంటింటికి మంచినీరు

సరఫరాలో వంద శాతం లక్ష్యాన్ని సాధించిన పది రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచినట్టు ఓ నివేదిక విడుదల చేసింది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్ ఆ తర్వాతి స్థానంలో ఉంది. ఇది రాష్ట్రానికి గర్వకారణమైన విషయం. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథకు కేంద్రం పైసా ఇవ్వలేదు. అవార్డులు ఇచ్చి, ప్రశంసలు కురిపించి చేతులు దులిపేసుకున్నదనేది వేరే విషయం.

ఏదేమైనప్పటికీ ఇది కాంగ్రెస్ నెలరోజుల్లో సాధించిన విజయం కాదు. ఇది తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత ఫలితం. మిషన్ భగీరథ కీర్తి కిరీటానికి మరో కలికితురాయి. రాష్ట్రానికి దక్కిన ఈ ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వం చూసీచూడనట్టు వదిలేసింది. నిన్నటిదాకా దేశానికే ఆదర్శంగా ప్రభుత్వాన్ని నడిపినవారికి ఎక్కడ మంచిపేరు వస్తుందేమోనని అనుకొని ఉండవచ్చు. ఇక్కడ రాష్ట్రం ముఖ్యమనుకుంటే పార్టీ రాజకీయాలకతీతంగా ఇంటింటికి నల్లానీరు అందించాలన్న సంకల్పాన్ని ప్రశంసించి ఉండేవారు. అలా చేస్తే వారికీ మంచిపేరు వచ్చేది. విజయం సాధించినప్పుడు హుందాగా ఉండాలని పెద్దలు చెప్పిన మాటలు ఇక్కడ గుర్తుకురావడం సహజం. ఈ నివేదికకు కొంచెం అటూఇటుగా వెలువడిన భారత్ కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక రాష్ట్రం రాబడి గణనీయంగా పెరిగినట్టు వెల్లడించింది. ఈ విజయం కూడా ఇదివరకటి ప్రభుత్వం ఖాతాలోనిదే అని చెప్పక తప్పదు. ఆరేండ్లలో జీఎస్టీ వసూళ్లు 63 శాతం వృద్ధిని నమోదు చేశాయని కాగ్ నివేదిక లెక్కలతో సహా వెల్లడించింది.

నిధుల్లేవని ఇల్లెక్కి కూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీదా పల్లెత్తు మాట్లాడలేదు. సొంత రాబడుల్లోనూ తెలంగాణ టాప్‌లో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో హర్యానా, గుజరాత్ తొమ్మిదో స్థానంలో నిలిచాయి. ఇదీ పదేండ్ల కేసీఆర్ పాలన ఫలితమే కదా.ఎలక్ట్రానిక్ రంగ అభివృద్ధికి కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)తోపాటు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)ను మంజూరు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేసీఆర్ ప్రభుత్వం పదే పదే చేసిన విజ్ఞాపనల వల్లనే ఇది సాధ్యమైందనేది జగమెరిగిన సత్యం. జహీరాబాద్ నిమ్జ్ పారిశ్రామిక వాడలో కంపెనీల సందడి మొదలైంది. ఇది కేసీఆర్ ఆలోచనల్లోంచి పురుడు పోసుకున్నదే. తొమ్మిదేండ్లలో రాష్ట్రం తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ స్టేట్ ఎ గ్లాన్స్ పుస్తకం వెల్లడించింది. దీన్ని ప్రస్తుత ప్రభుత్వమే విడదల చేసింది. అదేం చిత్రమో కానీ ఖాళీ ఖజానా ఇచ్చి వెళ్లారని సన్నాయి నొక్కులు నొక్కేదీ వారే. నిన్నగాక మొన్న విడుదలైన నీతి ఆయోగ్ నివేదిక తెలగాణలో పేదరికం తగ్గిందని శుభవార్త చెప్పింది. గత తొమ్మిదేండ్లలో రాష్ట్రంలో పేదల సంఖ్య 83 శాతం తగ్గిపోవడం కేసీఆర్ ప్రభుత్వ పాలనకు మెచ్చుతునక. ఇవన్నీ కూడా నిన్నటి కేసీఆర్ ప్రభుత్వ విజయాల కొనసాగింపులే. ఆయన దార్శనిక నాయకత్వానికి ప్రతిధ్వనులే. ఇలాంటి అవార్డులు గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి కోకొల్లలుగా వచ్చాయి. ఇప్పటికీ వస్తున్నాయి. ఈ అవార్డుల వెనుక ఒక లోతైన ఆలోచన, అంతకుమించిన వివేచన, ఈ ప్రాంతంపై అం తులేని అధ్యయనం, అవధిలేని అభిమానం ఉన్నాయి. అందుకే తెలంగాణ విజయ దుందుభి మోగించింది. దేశంలోనే ఆదర్శ రాష్ట్రం గా పేరుగాంచింది. కానీ బట్టకాల్చి మీదేసి బద్నాం చేసేవాళ్లకు ఇలాంటివేవీ కనిపించవు. ప్రభుత్వం ఇప్పటికైనా విజ్ఞత, పరిణతి చూపించి స్వరాష్ట్రం సాధించిన ప్రగతిని ఒప్పుకొంటే బాగుంటుంది. దానికి కర్తలెవరో చెప్తే మరింత బాగుంటుంది. ఇది నిజాలు ఒప్పుకున్నవాళ్ల నిజాయితీని తేటతెల్లం చేస్తుంది.

# ముదురుతున్న వివాదం

మాల్దీవుల వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. ఆ దీవుల రాజ్యం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ మాయిజ్జు అంతకంతకు భారత వ్యతిరేక వాగాడంబరాన్ని పెంచుతుండటమే ఇందుకు ప్రబల నిదర్శనం. ఒకప్పుడు మాల్దీవులపై తమిళ ఈలం ఉగ్రవాదుల వత్తాసుతో సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు భారత్ తన సైన్యాన్ని పంపి అక్కడి ప్రభుత్వాన్ని కాపాడిన సంగతి చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు మాల్దీవుల స్వరం మారిపోయింది. భారతదేశం తన సైనికులను వెనుకకు పిలిపించుకోవాలని మాయిజ్జు డిమాండ్ చేస్తున్నారు. రెండు దేశాల సంబంధాల్లో పెరిగిన దూరాన్ని ఇది తెలియజేస్తున్నది. కొత్తగా ఎన్నికైన మాల్దీవుల అధ్యక్షుడు మొదటగా భారత్ సందర్శించడం అనే సంప్రదాయానికి మాయిజ్జు తిలోదకాలిచ్చి టర్కీ, చైనాల పర్యటనకు బయల్దేరటం అంతర్జాతీయంగా చర్చాంశమైంది. మాల్దీవులు భారత్‌కు దూరమవుతూ, చైనాకు దగ్గరవుతున్నదని చెప్పడానికి ఇంతకన్నా సంకేతాలు అక్కర్లేదు. అప్పులిచ్చి, ఆపై ఆక్రమించి, గుప్పెట్లో పెట్టుకోవడమనే చైనా విస్తరణవాద ప్రణాళికలో మాల్దీవులు ఓ పావుగా మారింది.ఇప్పుడు మన ఇరుగు పొరుగు దేశాల్లో బంగ్లాదేశ్ ఒక్కటే మనకు పూర్తిగా అనుకూలం.

మిగతావన్నీ ఏదోరకంగా చైనా ప్రభావ పరిధిలోకి వచ్చాయి. తాజాగా మాల్దీవులు వాటి సరసన చేరింది. తమ దేశం భారత్‌కు ఇంటివెనుక పెరడు (బ్యాక్‌యార్డ్) లాంటిది కాదని మాయిజ్జు ధిక్కార ధోరణిలో మాట్లాడటం రెండు దేశాల మధ్య పెరిగిన దూరానికి ఓ కొలమానం. భారతదేశంలోని కొన్ని వర్గాలు మాల్దీవులు వద్దు.. లక్షద్వీప్ ముద్దు అనే ప్రచారానికి తెరతీసిన నేపథ్యం తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రచారం జోరందుకున్నది. మాల్దీవులకు బుక్ చేసిన విమాన టిక్కెట్లు, హోటల్ గదులు పెద్ద ఎత్తున రద్దు చేసుకున్నారనే వార్తలు కొద్దిరోజులుగా హల్‌చల్ చేస్తున్నాయి. సినీ నటులు, ఇతర రంగాల ప్రముఖులూ ఇందులో గొంతు కలుపుతున్నట్టు మనం వింటున్నాం. తాజాగా బీజేపీ ముఖ్యమంత్రులూ ఈ ప్రచారంలో వచ్చి చేరడం కొంత వైపరీత్యంగానే కనిపిస్తున్నది. ఇవన్నీ మాల్దీవుల ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటైన టూరిజాన్ని దెబ్బతీసేవిధంగా ఉన్నాయనేది తెలిసిందే. దౌత్యంలో దుందుడుకుతనం పనికిరాదు. కానీ దురదృష్టవశాత్తూ ఇప్పుడు అదే విదేశాంగ విధానమై కూర్చున్నది.మాల్దీవులను కాదనడం వరకు సరే. అందుకు ఎవరి కారణాలు వారికి ఉండొచ్చు. కానీ మధ్యలో లక్షద్వీప్ పేరెందుకు ఎత్తుతున్నారనేది ఇక్కడ ప్రశ్న. మన దేశంలో మరే ఇతర టూరిస్టు కేంద్రాలు లేవా? అంటే రకరకాల వాదాలు వినిపిస్తున్నాయి. నైసర్గిక సౌందర్యంతో అలరారే లక్షద్వీప్‌ను టూరిస్టు కేంద్రంగా అభివృద్ధి చేసి తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవచ్చని మన దేశంలో కొందరు భావిస్తుండటం ఇందుకు ప్రధాన కారణంగా చెప్తున్నారు. దీనిపై పర్యావరణవాదులు మొదటి నుంచీ అభ్యంతరం చెప్తూనే ఉన్నారు. మరోవైపు టూరిస్టులు వరదలా వస్తే తట్టుకునే శక్తి లక్షద్వీప్‌కు అసలే లేదని అక్కడి ఎంపీ స్వయంగా ప్రకటించడం ఇక్కడ గుర్తుంచుకోవాలి. చైనాతో దోస్తీ వల్ల దీర్ఘకాలికంగా ఎదురయ్యే ముప్పు గురించి మాల్దీవుల నాయకత్వానికి తెలిసేలా చేయాలి. అందుకు దౌత్యపరమైన పరిణతితో వ్యవహరిం చడం ఎంతైనా అవసరం.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

## ప్రతి మొక్కకు నీరు అందించాలి.

### కలెక్టర్ యస్.వెంకట్రావు

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



మొక్కలను నాటకము కాదు వాటిని సంరక్షణ కూడా అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ రోడ్డులో 33 వార్డు లో హరితహారం మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటరింగ్ డేలో పాల్గొనాలని పేర్కొన్నారు.ప్రతి నాటిన ప్రతి మొక్కకు నీరు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రి పై ఉందన్నారు.గ్రామాలలో పట్టణాలలో గ్రీన్ బడ్జెట్ నుండి నిధులను ఉపయోగించుకోవాలని అన్నారు. నాటిన మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారిపేటలో జరిగే జాతరకు ఏర్పాట్లు చేయండి: జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వచ్చే ఫిబ్రవరి 20 న అమ్మవారిపేటలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులకు సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా అధికారులను ఆదేశించారు.అమ్మవారిపేటలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రాంతాన్ని ఆయన శుక్రవారం పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కనీస సౌకర్యాలైన మంచినీటి సరఫరా, లైటింగ్, అంతర్గత రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అమ్మవారిపేటలో కొనసాగుతున్న 150 ఎంఎల్ డి, ఎఫ్ఎస్ టి పి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సివిల్ పనులు పూర్తయినాయని, యంత్రాలు బిగించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ పరిధిలోని బాలసముద్రం, రాంనగర్, కిషన్ పుర, అలంకార్, యాదవ నగర్, రెడ్డి కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, భవాని నగర్, వడ్డేపల్లి, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రకాష్ రెడ్డి పేట, తదితర ప్రాంతాల్లో అనధారికంగా, అక్రమంగా నిర్మాణాలను ప్రహరీ గోడలను పరిశీలించి తక్షణమే తొలగించాల్సిందిగా పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

## నూతన ఓటు నమోదుకు మరో అవకాశం

**అక్షిత, చిట్యాల**

18 సంవత్సరాలు నిండి ఓటు నమోదు చేసుకొని యువతీయువకులు ఓటు నమోదు చేసుకోవడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందనీ ఈ నెల 20, 21 తేదీలలో ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల తహసిల్దార్ దశరథ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు నూతన ఓటు నమోదు తో పాటు ఓటరు వివరాల మార్పు చేర్పులను కూడా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. బూత్ అధికారులు, సిబ్బంది దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

## విరహత్ అలీకి ఘన సత్కారం

### టిఎస్ఎండిపిఎ రాష్ట్ర బృందం బొకే బహుకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన విరహత్ అలీని తెలంగాణ చిన్న మధ్య తరహా దిన పత్రికల మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విరహత్ అలీని శాలువాలు కప్పి బోకెలను బహుకరించారు. చిన్న పత్రికల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాతో పాటు తమరు చొరవ చూపి పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు దాస్ మాతంగి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదీనం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్ అలీ రాష్ట్ర కోశాధికారి కొమ్మరాజు శ్రీనివాసులు కోరారు. పెండింగ్ బిల్లులు, అఫ్ గ్రేడ్, ప్రకటనలు, ఇళ్లు, ఇళ్ళ స్థలాలు తదితర అంశాలపై చర్చించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవారపు యాదయ్య, వేమిరెడ్డి సుభాష్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటగిరి చంద్రశేఖర్, ఎండి మక్సూద్, వీరెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



### సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :**








ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి,పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్,ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి,మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ విధానాల అధ్యయనానికి నగరానికి జపాన్ బృందం

### మేయర్ తో భేటీ అయిన జపాన్ ప్రతినిధి బృందం

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ మహా నగరం లో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి జపాన్ కు చెందిన ద్వి సభ్య బృందం శుక్రవారం నగరం లో పర్యటించింది. కార్యక్రమం లో భాగం గా బల్దియా ప్రధాన కార్యాలయం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ని బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ లో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్దతులను తెలియజేస్తూ జపాన్ శానిటేషన్ కౌన్సిల్ అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యుల బృందం నగరం లో పర్యటించడం జరిగిందని, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్( ఏ డి బి)వారు అందజేసిన అసైన్మెంట్ ను అధ్యయనం చేయడానికి బృంద సభ్యులు నగరానికి రావడం జరిగిందని, ఇందులో భాగం గా జీ డబ్ల్యు ఎం సి నిర్వహిస్తున్న మల శుద్ధి నిర్వహణ (ఎఫ్ ఎస్ టి పి) ల అధ్యయనం లో భాగం గా అమ్మవారి పేట లో గల కేంద్రాన్ని సందర్శించి ప్లాంట్ ట్రీట్మెంట్ ల సామర్థ్యం ఎంత?నిర్వహణ చేసేవారు,విధి విధానాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, ఉత్పత్తి అయ్యే సహా ఉత్పన్నాలు గురించి వివరించామని, అంత్య ఉత్పన్నాల వినియోగం వంటి అంశాలను అధ్యయనం చేయడానికి నగరానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మవారిపేటలో మరో 150 ఎం ఎల్ డి ఎఫెస్టిపి త్వరలో వినియోగంలోకి వస్తుందని మేయర్ తెలుపగా ఇట్టి నేపద్యం లో బల్దియాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును బృందం ప్రశంసిస్తు హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ ఎస్ టి పి ల నిర్వహణ లో స్వయం సహాయక మహిళా బృందాలను భాగస్వామ్యం చేయడం, బంకా బయో వారిచే నిర్వహించే ట్రీట్ మెంట్ విధానం, మండించి మలాన్ని మెన్యూర్ (ఎరువు)గా మార్చే ప్రక్రియ ను గురించి, హౌజ్ హోల్డ్స్ డి స్లడ్జింగ్ పద్దతు లను వివరిస్తూ ప్రక్రియ లో భాగం గా సిబ్బంది, పి పి ఈ కిట్ల వినియోగం, మనుషుల ద్వారా కాకుండా యంత్రాల ద్వారా సెప్టిక్ టాంక్ లను శుభ్రపరచడం, సిబ్బంది ఆరోగ్య సంరక్షణ కు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్యం పట్ల బల్దియా తీసుకుంటున్న చర్యలు మేయర్ వారికి తెలియజేశారు.14420 టోల్ ఫ్రీ నంబర్ గురించి నగరవాసుల్లో చైతన్యం కల్పించ ప్రతి 3 సం.ల కొకసారి సెప్టిక్ ట్యాంక్ లను క్లీనింగ్ చేయిస్తున్నట్లు మేయర్ తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ అనుసరిస్తున్న విధానాలను క్షేత్ర స్థాయి లో అధ్యయనం చేసిన బృందం ప్రత్యేకం గా అభినందించారు. నగరం ఒక లెర్నింగ్ ప్లాట్ ఫాం (నేర్చుకుని వేదిక) లా ఉందని కితాబిచ్చారు. పర్యటనలో భాగంగా జపాన్ బృందం అమ్మవారిపేటలో మల శుద్దీకరణ కేంద్రం తో పాటు ఎం జీ ఎం లో నిర్వహిస్తున్న ఎస్ టి పి కేంద్రాన్ని పరిశీలించింది. అనంతరం జపాన్ బృంద సభ్యులను మేయర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఇట్టి కార్యక్రమం లో ఇంటర్నేషనల్ కో ఆపరేషన్%డ% ప్రాజెక్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కత్సుయోషి సుడో, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ మేనేజర్ డా. పైర్రే ఫ్లేమండ్ తో పాటు అస్కి ప్రతినిధి డా.రాజ్ మోహన్ రెడ్డి,సభ్యులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత క్యాలెండర్ ఆవిష్కరణ.లో మండల తాసిల్దార్ కమిషనర్..

మేడ్చల్ అక్షిత బ్యూరో: దుండిగల్ పురపాలక పరది దుండిగల్ గండి మైసమ్మ మండల కార్యాలయంలో శుక్రవారం అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్. మేడ్చల్, అక్షిత బ్యూరో చీఫ్.ఎండి పాషా. ఆధ్వర్యంలో గండిమైసమ్మ మండల తాసిల్దార్ టి. సుచరిత దుండిగల్ పురపాలక కమిషనర్. కే సత్యనారాయణ రావు. చేతుల మీదుగా. ఆవిష్కరించారు.ఈ సందర్భంగా. దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్ టీ. సుచరిత. మాట్లాడుతూ. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పురపాలక కమిషనర్. కె. సత్యనారాయణ రావు కంప్యూటర్ ఆపరేటర్స్. దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్.రెహమాన్ సోబ్. సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటుఅభినందనీయం

### టి యు డబ్ల్యూ జే 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరించిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కి అభినందనలు కృత్జ్ఞతలు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్న గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమం గన్నపురెడ్డి రవి బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తూ కోదాడలో మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని రాష్ట్రాలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డులో అతిపెద్ద అంబేద్కర్ కౌంస్య విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు వారికి దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు పంది తిరపయ్య మాట్లాడుతూ ఆంధ్రాలో ముఖ్యమంత్రి జగన్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పంది తిరపయ్య. చలిగంటి రామారావు బాగ్దాద్ బాజాన్ గందం పాండు పాముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ



**చేర్యాల,(కొమురవెల్లి) జనవరి 19 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఐపీఎస్, శుక్రవారం జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ కొమురవెల్లికి విచ్చేసిన సందర్భంగా ఆలయ పూజారులు సిపి అనురాధకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనగామ జిల్లాకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ రాక...!!

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ లు జిల్లా కేంద్రమైన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశం కు హాజరు కానున్నారని, డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 8.30 గంటలకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నట్లు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# నేను చేసిన పెద్ద తప్పు అదే

కథానాయిక సమంత సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. విడాకుల అనంతరం తాత్విక అంశాల గురించి ఎక్కువగా మాట్లాడుతున్న ఈ భామ తాజాగా సోషల్ మీడియా వేదికగా అభిమానుల ప్రశ్నలకు బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆమె తన వైవాహిక జీవితం గురించి కామెంట్స్ చేశారు. తన జీవితంలో చేసిన అతి పెద్ద తప్పేంటో వివరించారు. 'నా ఇష్టాలను గుర్తించడంలో విఫలమయ్యాను.ఈ విషయం చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. ఎందుకంటే గతంలో నా భాగస్వామి వాటిని ప్రభావితం చేశాడు. క్లిష్ట సమయం నుంచే మనం విలువైన పాఠం నేర్చుకోగలమని అర్థమైంది. ఈ విషయాన్ని గ్రహించిన తర్వాతే నా వ్యక్తిగత ఎదుగుదల ప్రారంభమైంది' అన్నారు. సమంత గతంలో ఒక ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. తన విడాకులు, వరుస ఫ్లాప్‌లు, ఆరోగ్య సమస్యలు ఒకేసారి చుట్టుముట్టడంతో ఎంతో కుంగిపోయానని చెప్పారు.ఒకవైపు ఆరోగ్యం దెబ్బ తింటుంటే.. మరోవైపు వైవాహిక బంధం ముగిసిందని తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు విరామం ప్రకటించిన సమంత తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టారు. ఆమె నటించిన 'సిటాడెల్' ఇండియన్ వెర్షన్ వెబ్ సిరీస్ విడుదలకు సిద్ధంగా ఉన్న సంగతి విదితమే. మరోవైపు ఆమె కొన్ని రోజుల క్రితం నిర్మాతగా మారిన సంగతీ తెలిసిందే. 'ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్' పేరుతో నిర్మాణ సంస్థను సమంత ప్రారంభించింది.



చిట్టిపొట్టి దుస్తుల్లో గాలం వేస్తున్న మాన్విత హరీష్ కామత్..

# నాగార్జున, ధనుష్ మల్టీస్టారర్ మొదలైంది

దక్షిణాదిలో మరో ప్రతిష్టాత్మక మల్టీస్టారర్ సినిమా పట్టాలెక్కింది. అగ్ర హీరోలు నాగార్జున, ధనుష్ ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమా గురువారం ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. శ్రీవెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ పతాకాలపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ధనుష్‌పై చిత్రీకరించిన సన్నివేశాలతో రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టారు. సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'నా సామిరంగ' 'కెప్టెన్ మిల్లర్' (తమిళం) చిత్రాలతో నాగార్జున, ధనుష్ మంచి విజయాలను సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైన్: రామకృష్ణ, మోనికా నిగోత్రే, సమర్పణ: సోనాలి నారంగ్, దర్శకత్వం: శేఖర్ కమ్ముల.







# జాతరలో యాక్షన్ ఎపిసోడ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'పుష్ప-2' సినిమా గురించి ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తాజా షెడ్యూల్ గురువారం హైదరాబాద్‌లో మొదలైనట్లు తెలిసింది. ఇందులో ప్రధాన తారాగణం పాల్గొనగా జాతర నేపథ్యంలో యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారని సమాచారం. కథాగమనంలో కీలకంగా వచ్చే ఈ ఎపిసోడ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. దాదాపు రెండు వారాల పాటు ఈ షెడ్యూల్ జరగనున్నట్లు తెలిసింది.ఈ సినిమా విషయంలో దర్శకుడు సుకుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, చక్కటి పర్‌ఫెక్షన్‌తో అన్‌కాంప్రమైజ్డ్‌గా తెరకెక్కిస్తున్నారని అంటున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్, ధనుంజయ, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దేవీశ్రీప్రసాద్ సంగీతాన్నందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది.

# అతని ప్రేమలో ఉన్నా!

డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథిస్ బోతో తాప్సీ ప్రేమాయణం గురించి అప్పట్లో అనేక వార్తలొచ్చాయి. అయితే తాప్సీ మాత్రం తన లవ్‌ఎఫైర్‌పై ఎప్పుడూ పెదవి విప్పలేదు. దాంతో ఈ జంట ప్రేమకథ ముగిసిపోయిందని అందరూ భావించారు. తాజాగా ఈ విషయంపై తొలిసారిగా తన మనసులో మాటను బయటపెట్టింది తాప్సీ. దాదాపు పదేళ్ల నుంచి మాథిస్ బోతో ప్రేమలో ఉన్నానని చెప్పింది. 'దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలినాళ్లలోనే అతడితో పరిచయమైంది. ఇన్నేళ్ల కాలంలో మా బంధం మరింతగా బలపడుతూ వచ్చింది. అయితే మా ప్రేమ వ్యవహారం గురించి ఇప్పటివరకు నేను ఎక్కడా మాట్లాడలేదు. ప్రేమ, పెళ్లి విషయంలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. మాథిస్ బోతో నేను చాలా సంతోషంగా ఉన్నా. బ్రేకప్ చెప్పేసి మరో బంధంలో అడుగుపెట్టాలనే ఆలోచన ఏ రోజూ రాలేదు' అని చెప్పుకొచ్చింది తాప్సీ. గత ఏడాది ఈ భామకు బాగా కలిసొచ్చింది. షారుఖ్‌ఖాన్‌తో జోడీగా ఆమె నటించిన 'డంకీ' చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తాప్సీ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సక్సెస్ జోష్‌లో తదుపరి సినిమాల కోసం సన్నద్ధమవుతున్నది తాప్సీ. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# పాన్ షాప్ లో షార్ట్ సర్క్యూట్

## నిర్వాహకుడు వెంకటయ్యకు

## భాస్కర్ రావు పరామర్శ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఈదులగూడ-16వ వార్డుల్లో ఓ పాన్ షాప్ లో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ జరిగింది. సుమారు 3 లక్షల అస్తి నష్టం సంభవించినట్టు బాధితుడు తెలిపాడు. విద్యుదాఘాతానికి పాన్ షాపులో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ ఘటన జరిగిన సమయంలో పాన్ షాప్ లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఘటనాస్థలానికి చేరుకున్నారు. పాన్ షాపు నిర్వాహకుడు జన్నపాల వెంకయ్యను పరామర్శించారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. వెంకటయ్యకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట 16వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మన్నెం శ్రీనివాసరెడ్డి, బొడ్డు నందకిషోర్ యాదవ్, జన్నపాల కిరణ్ తదితరులు ఉన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ సిఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా యర్ర గొర్ల రాంబాబు మెమోరియల్ కప్పు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గూడూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఎంత దోహదపడతాయని, ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమని ఎవరు నిరుత్సాహ పడవద్దని ఈరోజు ఓటమి రేపు గెలుపుకు నాంది అని వారన్నారు. దాతల సహకారంతో నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతులు మొదటి బహుమతి రూ.20,016 బహుమతి, రెండవ రూ.15,016లు మూడో బహుమతి రూ.10,016లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదుగా శిల్డులను ప్రధానం చేయడం జరిగింది.ఆర్గనైజర్ లు బొడ్డు సాయికుమార్,కట్టబోయిన సంతోష్,బైరెడ్డి అనిల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, గూడూరు సర్పంచ్ గూడూరు సర్పంచ్ నూకపంగ విక్టోరియా శ్రీనివాస్, అర్జున్ యాదవ్, ఎంపిటిసి కట్టబోయిన వెంకటరమణ వెంకన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బెల్టు షాప్ యజమాని పై కేసు నమోదు

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

బెల్ట్ షాప్ యజమానిపై కేసు నమోదు చేసినట్లుగా మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు మండల పరిధిలోని చెల్లేడు గ్రామానికి చెందిన మాదాస్ యాదయ్య కిరాణం షాపును తనకి చేయగా మద్యం బాటిల్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



# ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర

### అడ్డుకోకుంటే అసులకే మోసం వస్తుంది

### తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం

### ప్రాజెక్టులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదే

### తెలంగాణ ఉద్యమం జరిగిందే నీటి కోసం

### మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





తెలంగాణ ఉద్యమం జరిగింది నీటి కోసమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఉమ్మడి ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగిస్తే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. జాతీయ ప్రాజెక్టు తెస్తామని ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఉన్న ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు.నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని సూచించారు. కెఆర్ఎంబికి అప్పగించాలన్న నిర్ణయాన్ని గతంలో తాము వ్యతిరేకించామన్నారు. కెఆర్ఎంబితో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని తాము వాదించామని, అపెక్స్ కమిటీకి అప్పగించాలని తాము గట్టిగా చెప్పామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేసే సమయంలోనే ప్రణాళిక సంఘం కొన్ని షరతులు పెట్టిందని, శ్రీశైలంలో 830 అడుగుల నీటిమట్టం నిర్వహించాలని సూచించింద న్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై గతంలో తమ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టిందని హరీష్ రావు వివరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. నెలలోగా ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు పరిధిలోకి వెళతాయనే వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. లేదంటే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు.తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసం అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కేఆర్ఎంబీకి సంబంధించి గతంలో తమపై కూడా ఒత్తిడి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. 264 మెగా వాట్స్ విద్యుత్ శ్రీశైలంలో ఉత్పత్తి చేసి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని తాము కోరామని వివరించారు. ఆ సూచనలు పాటించకుంటే ప్రాజెక్టులు విలీనం చేయమని తేల్చి చెప్పామని వివరించారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగిస్తే రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుందని హరీశ్ రావు అంటున్నారు. హైడల్ పవర్ జనరేషన్‌లో స్వయం ప్రతిపత్తిని కోల్పోతామని వివరించారు. సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని వివరించారు. పాలమూరు రంగారెడ్డి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల కోసం అడగాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ గతంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఏడు మండలాలు ఏపీలో కలిపి సీలేరు ప్రాజెక్టును పక్క రాష్ట్రానికి అప్పగించారని ధ్వజమెత్తారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాయని విరుచుకుపడ్డారు. పోతిరెడ్డిపాడు ద్వారా గోదావరి డెల్టాకు నీటిని తరలిస్తే సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. ప్రాజెక్టులు ఐఖీఓః చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి ఇప్పుడు కూడా నీరు తెచ్చుకోవచ్చని హరీశ్ రావు సూచించారు. గోదావరిలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఆ నీటిని లిఫ్ట్ చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాళేశ్వరం పంప్ హౌజుల్లో మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో నడుపుతున్నారని తెలిపారు. దీని వల్ల మోటార్లు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని మోటార్లు నడపాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్ట్ తీసుకొస్తామని ఢిల్లీ వెళ్లి, ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# అవిశ్వాసాలు వద్దు... ఇచ్చిన హామీలను అమలు చేయండి

### అప్పులో ఉన్న సొసైటీని లాభాల్లో తెచ్చారు

### రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



అవిశ్వాసాలపై దృష్టి పెట్టకుండా, అమలుకు నోచుకోని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఈ హామీలన్నింటిని నెరవేర్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తే తమ పార్టీ తరుపున సహకారం అందిస్తామన్నారు. రైతులకు మేలు చేస్తున్న సహకార సంఘం సొసైటీలపై రాజకీయాలు చేయడం తగదన్నారు. తడకమళ్ల ప్రాథమిక సహకార సంఘం గతంలో అప్పుల ఊబిలో కూరుకపోయిందని, ప్రస్తుతం ఉన్న పాలకవర్గం ఛైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, వైస్ ఛైర్మన్ వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బి సంఘం లాభాల వైపు పయనిస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులకు యాసంగి, వానాకాలం సీజన్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందించారని, ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంభించకుండా రైతులందరికి సరిపడా ఎరువులు అందించిన ఘనత సొసైటీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో రైతుబంధు నేటి వరకు రైతులకు ఆందించలేకపోయిందని, రూ.2లక్షల రుణమాఫీ ఊసే లేకుండా పోయిందని, ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు భృతి ఇస్తామని, నేటికి వాటి ఊసే లేకుండా కాలం గడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక మెజారిటీ ఉన్న మున్సిపాలిటీలు, పీఏసీఎస్‌లలో కౌన్సిలర్లు, డైరెక్టర్లకు ప్రలోభాలకు గురి చేసి అవిశ్వాసం పెట్టి పంతం నెగ్గించుకుంటున్నారని, దీనిలో భాగంగా నల్లగొండ మున్సిపాలిటీ, వెలిమనేడు పీఏసీఎస్‌లను చేజిక్కించుకున్నారని, మిర్యాలగూడ మండలం తడకమళ్ల పీఏసీఎస్‌లో అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీ అబాసుపాలైందని ఎద్దేవా చేశారు. అవిశ్వాసాలను ప్రజలు, రైతులు హర్షించరని ప్రజాప్రతినిధులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రైతుల్లో, ప్రజల్లో వ్యతిరేకత వస్తే ఏ ప్రభుత్వమైనా పతనం కాక తప్పదన్నారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే అన్ని పార్టీలు హర్షిస్తాయన్నారు. సమావేశంలో మిర్యాలగూడ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మోహన్‌గౌడ్, శేఖర్‌రావు, రవి, నాగయ్య, భిక్షం, వెంకటయ్య, సోమయ్య ఉన్నారు.

# రాజాసింగ్‌కు బెదరింపుపై పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**



:ఎట్టకేలకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వచ్చిన బెదిరింపు కాల్స్ వ్యవహారంలో మంగళ్‌హాట్ పోలీసులు స్పందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కొన్ని రోజులుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కొంతమంది ఫోన్ చేస్తూ శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహిస్తే చంపుతామంటూ బెదిరించారు. ఇదే విషయమై రాజాసింగ్ నగర కమిషనర్‌తోపాటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా గత రెండు రోజుల క్రితం సైతం ఓ వ్యక్తి ఫోన్ చేసి హైదరాబాద్‌లోనే చంపుతానంటూ చాలెంజ్ చేయడంతో అదే విషయాన్ని రాజాసింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ అంశంపై స్పందించిన మంగళ్‌హాట్ పోలీసులు కేసు నమోదు చేసి వాటిపై ఆరా తీస్తున్నారు.

# ఇల్లంతకుంట ఆలయంలో బండి కరసేవ

### చీపురుపట్టి ఊడ్చిన బిజెపి ఎంపి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి:**

:ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర పున:ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ఆరోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం సంజయ్ చీపురు, పార బట్టి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేవాలయాలను శుద్ధి చేస్తున్నామన్నారు. అన్నివర్గాల ప్రజలు దేవుడి అక్షితల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని చెప్పారు. రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు.అయోధ్య అక్షితలు రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా? 'అక్షితల్లో రేషన్ బియ్యం, బాసుమతి బియ్యం, జై శ్రీరాం బియ్యం అనే రకాలు ఉండవు. పవిత్రమైన దేవుడి అక్షితలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు వక్రీకరించడం తగదు. కాంగ్రెస్ నేతలు కోరితే బాసుమతి బియ్యాన్ని పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం'అని పేర్కొన్నారు.

# రాముడి పేరుతో రాజకీయం ఆపాలి

### ఆలయప్రతిష్టను ప్రధాని ఎలా చేస్తారు

### మంత్రి పొన్నం ప్రభాకర్ ఆక్షేపణ

**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి:**

రాముడి పేరుతో రాజకీయాలు చేయడం బీజేపీ ఆపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నవాబుపేట మండలం కొల్లూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. రాముడు అందరివాడని.. దేవుడి ఫొటోతో రాజకీయం చేయడం బీజేపీకి తగదన్నారు. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవాన్ని పీఠాధిపతులే వ్యతిరేకించా రని తామెంత అన్నారు. రాములవారి అక్షింతల పేరుతో కొంతమంది బియ్యం సంచులు ఇచ్చి అయోధ్య అక్షింతలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల తిరస్కరణకు గురైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు అహంకార పూరితంగా మాట్లాడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వద్దంటూ హైకోర్టులో పిల్ వేశారని.. ఒకవేళ వారు ఉచిత బస్ సౌకర్యం వద్దనుకుంటే టికెట్ తీసుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. శ్రీరాముడు అందరివాడని, కొందరి వాడు అన్నట్లుగా బీజేపీ ప్రచారం చేయడం సరికాదని పొన్నం ప్రభాకర్ అన్నారు. పవిత్ర కార్యాన్ని రాజకీయాలకు వాడుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రాణ ప్రతిష్ఠ చేయడమేంటని ప్రశ్నించారు. ధార్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొల్లూరులో ఏర్పాటు చేసిన శ్రీచింతలపురి చిన్మయ స్వామి మఠం రజతోత్సవ వేడుకల ప్రారంభోత్సవానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవుడిని కొలిస్తేనే ఆయన శక్తియుక్తులు కలిగిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గం అనుసరిస్తే ముక్తి ప్రాప్తిస్తుందని తెలిపారు. కొల్లూరులో చిన్మయస్వామి మఠాధిపతి శ్రీనందీశ్వర స్వామి పెద్ద ఎత్తున రజతోత్సవాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్ర పీఠాధిపతి 1008వ జగద్గురు శివాచార్య మహాస్వాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, రాజేశ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



వార్త 6లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 20 జనవరి 2024 | పేజీలు : 8


# సమన్వయంతో పనిచేయాలి

## కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంతాల్లో ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాలు, పథకాల అమలు గురించి ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్లు చెన్నారెడ్డి, లలిత, ఎస్.ఈ.లు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాపారావు, వంశీ కృష్ణ, లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## అక్షిత పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్-హనుమంతు కే. జెండగే

వార్త 8లో



## స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

వార్త 8లో

# మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలి

## -కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి లను పరిశీలించారు. వైద్యాధికారులు, ...మిగతా 2లో



# బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి.. అధికారులపై ఈడి కి పిర్యాదు చేస్తాం..

**శేరిలిగంపల్లి అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గూడాలో గల సర్వే నెంబర్ 149 లోని ప్రభుత్వ భూమి 58,59 జీవో ను అడ్డం పెట్టుకొని అక్రమంగా ఇతర వ్యక్తులకు కట్టబెట్టిన వైనం పై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో ...మిగతా 2లో



## తడకమళ్ల పిఎసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ పై సభ్యులు గైర్హాజరుతో అవిశ్వాసం రద్దు

వార్త 2లో



## అధికారులతో చర్చించి, డిగ్రీ కళాశాల భవనాన్ని రెండు నెలల్లో పూర్తి చేయిస్తా

వార్త 8లో

# తడకమళ్ల పిఎసిఎస్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పై సభ్యులు గైర్‌హాజరుతో అవిశ్వాసం రద్దు

## కొనసాగనున్న పాత పాలకవర్గం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్)ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస సమావేశానికి సభ్యులు హాజరు కావాలని జిల్లా అధికారులు ఇచ్చిన నోటీసుల ఆధారంగా శుక్రవారం అవిశ్వాస సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు అధికారులు వేచి చూసినా సభ్యులు రాలేదు. ఇచ్చిన సమయం గడువు పూర్తి కావడంతో అవిశ్వాస సమావేశం రద్దయినట్లు జిల్లా సహకార అధికారి ఆర్.కిరణ్‌కుమార్ ప్రకటించారు. కాగా సొసైటీలో 13 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 9 మంది సభ్యులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని గత ఏడాది డిసెంబర్ 20న జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు గత ఏడాది డిసెంబర్ 28న అవిశ్వాస సమావేశనికి 18 జనవరి 2024 హాజరు కావాలని 13మంది సభ్యులకు నోటీసులు జారీ చేశారు. జనవరి 18, 2024న అవిశ్వాస సమావేశానికి హాజరు కావాలని నోటీసులు జారీ చేయగా జిల్లా అధికారి అనారోగ్య కారణాల రిత్యా ఒకరోజు వాయిదా వేశారు. శుక్రవారం అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టేందుకు సమావేశం నిర్వహించగా సభ్యులెవరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాస సమావేశం రద్దయినట్లు జిల్లా అధికారి ప్రకటించారు. ఈ



నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయా సొసైటీలకు, మున్సిపాలిటీ పాలక వర్గాలకు అవిశ్వాసం ప్రవేశపెడుతున్నారు. ఈ కోణంలోనే నల్లగొండ మున్సిపాలిటీ, వెలిమనేడు పీఏసీఎస్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. దీంతో మిర్యాలగూడ మండలం తడకమళ్ల పీఏసీఎస్‌కు అవిశ్వాసం ప్రవేశపెట్టగా బిఆర్ఎస్ క్యాంపు రాజకీయంతో కాంగ్రెస్ తన పంతంను నెగ్గించుకోలేక పోయింది. అవిశ్వాస సమావేశానికి డీఎస్పీ వెంకటగిరి పర్యవేక్షణలో ఒక సీఐ, నలుగురు ఎస్ఐలు, 50 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించగా క్లస్టర్ అధికారి రాంబాయి, ఆఫీస్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ నారాయణస్వామి, జూనియర్ అసిస్టెంట్ సుబాన్, సీఈఓ నర్సయ్యలు పాల్గొన్నారు.

# నేడు, రేపు 8వ తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల వార్షిక సదస్సు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఏ) ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో 8 వ తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల వార్షిక సదస్సును ఖమ్మం లోని ఎస్ ఆర్ డిజి స్కూల్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ కుతుంబాక శ్రీరామ్ సెక్రటరీ డాక్టర్ నాగుబండి కిరణ్ కుమార్ తెలిపారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం లో తొలిసారిగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సు ప్రారంభం కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.




ఉమ్మడి రాష్ట్రంలో ని సుమారు 2 వేల మంది దంత వైద్యులు హాజరు కానున్నారని తెలిపారు. దంత వైద్య రంగంలో నూతన అత్యాధునిక శిక్షణ విధానాలను. ఆయా రంగాల్లోని ప్రముఖ నిష్ణాతులైన వైద్యులు వివరించనున్నట్లు తెలిపారు. దీనితో పాటు నూతన పరికరాలను ప్రదర్శించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు కు దంత వైద్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యులు సిహెచ్ విఆర్ నాగేశ్వరరావు డాక్టర్ పి వెంకటేశ్వరరావు కిషోర్ గౌడ్ సునీల్ పాల్గొన్నారు.

## నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఔదార్యం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

**మణుగూరు, అక్షిత ప్రతినిధి,**

శుక్రవారం రోజు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం మణుగూరు లో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తగరంపూడి వెంకటరమణ ఆదర్శనగర్ మణుగూరు వారి 16 నెలలు కుమారుడు అనారోగ్యం తో హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు, వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వారికీ 1000రూ00 పది వేల రూపాయలు ట్రస్ట్ అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారు అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,సుంకిరెడ్డి వీరా రెడ్డి,షోరూం స్టాఫ్ గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీలో ఘనంగావేమన జయంతి వేడుకలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

యోగి వేమన రచించిన శతకాలుతరతరాలకు జీవిత సారాన్ని సత్యాన్ని తెలిపే గొప్ప కవితలని వైయస్సార్ సేవా సమితి సభ్యులు కొనియాడారు. యోగి వేమన జయంతిని పురస్కరించుకొని వైయస్సార్ సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ కాలనీ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ నిర్వహించారు. ఆల్విన్ కాలనీ రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వివేకానంద నగర్ కాలనీ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం తో పాటు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ పుల్లారెడ్డి ఈశ్వర్ రెడ్డి కొండారెడ్డి కసిరెడ్డి రామలింగేశ్వర్ రెడ్డి నారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి శుక్రవారం రోజు సదరు కబ్జా కు గురైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాంధీ తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతు గతం లో ఇక్కడ పనిచేసిన రెవిన్యూ అధికారులపై శాఖా పరమైన విచారణ చేపట్టిన అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 58,59 జీవో లను అడ్డం పెట్టుకొని ఎవరి అండతో అధికారులు ఈ అవినీతి కి పాల్పడ్డారో, వారందరి రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు.వేరే వేరే వ్యక్తుల ద్వారా డబ్బుల ట్రాన్సక్షన్స్ జరిగాయాని, గజం 3 లక్షల ధర పలికే నానక్ రామ్ గూడ లో కేవలం గవర్నమెంట్ రేటు 27 వేల చొప్పునే వేల గజాల ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులకు ఎలా దారాధత్తం చేస్తారని ప్రశ్నించారు. అధికారుల చేత ఈ పనులు చేయించిన రాజకీయ నాయకులపైన కూడా ఉన్నతాదికారులకు పిర్యాదు చేస్తామని, ఎట్టి పరిస్థితి లోను భూములను వదిలే ప్రసక్తే లేదన్నారు. కబ్జాలకు గురైన భూములను ప్రభుత్వానికి అప్పగించే వరకు విశ్రామించభోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి ,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,శేఖర్,మన్నే రమేష్, అరుణ్ గౌడ్, నర్సింగ్ రావు, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, స్థానిక నేతలు,కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది హాజరును పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సౌకర్యాల కల్పనతో పాటు, స్పెషాలిటీ వైద్యుల కేటాయింపు చేసినట్లు తెలిపారు. గైనిక్, అనేస్తేషియా, చైల్డ్ ప్రత్యేక వైద్యులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు.వైద్యుల పేర్లతో బోర్డులు ప్రదర్శించాలన్నారు. నైట్ డ్యూటీ చార్ట్ పేర్లు ఫోన్ నెంబర్లతో సహా ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు జరుగుతున్నట్లు నెల రోజుల్లో ఆపరేషన్లు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించుటకు అన్ని చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు.ఈ కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. మంగళ డా. రాజశేఖర్ డా. రాజేష్ డా. శ్రావణ్ నేలకొండపల్లి ఎంపిడివో జమలా రెడ్డి తహసీల్దార్ అనురాధ బాయి అధికారులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఏఐసిసి సెక్రటరిని కలిసిన డాక్టర్ రామకృష్ణ

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**



వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ఏఐసీసీ సెక్రటరీని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. హైదరాబాద్ లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ బృందం ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ గారిని కలిసి వరంగల్ ఎంపీ టిక్కెట్టు వచ్చే ఎన్నికల్లో తనకు కేటాయించాలని రామకృష్ణ మరియు వారి బృందం ఆయనకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజాసేవకుడిగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా జిల్లాలో రాష్ట్రంలో దేశంలో కూడా మంచి పేరున్న రామకృష్ణకు టికెట్ కేటాయిస్తే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజా సంఘాలు కూడా సహకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో తోడుంటారని రామకృష్ణ బృందం ఏఐసీసీ సెక్రటరీకి తెలియజేశారు ఏఐసీసీ సెక్రెటరీ గారు సానుకూలంగా స్పందించినందుకు డాక్టర్ రామకృష్ణ మరియు ప్రజా సంఘాల నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు

# మహిళలపై దాడులు హింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఎఐఎఫ్డిడబ్లు పోరాటాలు

## ఎఐఎఫ్డిడబ్లు రాష్ట్ర అధ్యక్షులు సైదమ్మ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మహిళలపై దాడులు, హింస, వివక్ష, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఎఐఎఫ్డిడబ్లు పోరాటం చేస్తుందని ఎఐఎఫ్డిడబ్లు రాష్ట్ర అధ్యక్షులు వస్కుల సైదమ్మ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఎఐఎఫ్డిడబ్లు) నల్లగొండ జిల్లా కమిటి సమావేశం రామంజి జ్యోతి అధ్యక్షతన జరిగింది. దేశంలో రాష్ట్రంలో మహిళల హక్కుల చట్టాలను అమలు చేయాలని మహిళలపై రోజురోజుకు జరుగుతున్న హింస దాడులకు అత్యాచారాలకు వివక్షతకు వ్యతిరేకంగా ఎఐఎఫ్డిడబ్లు ఉద్యమాలు చేస్తుందన్నారు మాతృస్వామిక వ్యవస్థ నుండి పితృ స్వామిక వ్యవస్థగా మారిన ఈ సమాజంలో మహిళల ప్రాధాన్యత రోజురోజుకు తగ్గుతూ వస్తుందన్నారు. జనాభాలో సగభాగంగా ఉండి పురుషులతో సమానంగా చదువుల్లో ఉద్యోగాలలో వృత్తులలో గృహిణులు ఇంట బయట సమర్థవంతంగా తమ ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ స్త్రీలను రెండో శ్రేణి పౌరురాలుగనే గుర్తిస్తున్నారన్నారు. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానాలకు




తలొగ్గి పాలకులు అన్ని రంగాలలో మహిళలను అణచివేస్తున్నారన్నారు. చట్టసభలలో 50% రిజర్వేషన్లు కాకుండా 33% రిజర్వేషన్లకు కూడా నోచుకోకుండా మహిళలను అనగదొక్కుతున్నారన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, మహిళలు పట్టణ ప్రాంతాలకు వెళ్ళుటకు కూడా ఎక్స్ప్రెస్ బస్సులు అదనంగా వెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సైదమ్మ ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలోవి.సుకన్య పి.రమణ, వి.మౌనిక, ఆమని సిహెచ్.యాదమ్మ, ఇ.లింగమ్మ, ఇ.కరుణ ఎ.సైదమ్మ యు.యల్లమ్మ జి.చంద్రమ్మ వి.చంద్రమ్మ పాల్గొన్నారు.

# -నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంపై అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ నేలకొండపల్లి మండల కేంద్రంలో పర్యటించి బౌద్ధ స్థూపం వద్ద రూ. కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రం శ్రీ భక్త రామదాసు ధ్యాన మందిరం వద్ద రూ. 2 కోట్లతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. విడిది కేంద్రం వద్ద పనులు పూర్తి కాకపోవడంపై అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో పనులకు సంబంధించి సామాగ్రి రావాలని, కూలీలతో పనుల పురోగతిపై ఫోటోలు పోస్ట్ చేయాలని అన్నారు.కూలీల సంఖ్య పెంచాలని పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆయన తెలిపారు. రోజువారి కార్యాచరణ ప్రణాళిక పనుల పూర్తికి షెడ్యూల్ సమర్పించాలన్నారు. ఒండు నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.ఆడిటోరియం పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు డోర్స్ కిటికీలు ఫ్లోరింగ్ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. 5 ఫిబ్రవరి కల్లా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి నేలకొండపల్లి ఎంపిడివో జమునా రెడ్డి తహసీల్దార్ అనురాధ బాయి టూరిజం ఏఇఇ మహ్మద్ నాజిష్ నేలకొండపల్లి సర్పంచ్ నవీన్ అధికారులు తదితరులు ఉన్నారు.

**జూనియర్ డిగ్రి కళశాల సంధర్శన**

కలెక్టర్ విపి గౌతమ్ నేలకొండపల్లి జూనియర్ డిగ్రి కళాశాలలను సంధర్శించా రు.క్లాస్ రూమ్ లను పరిశీలించారు. విధ్యార్దుల సంఖ్య దారుణంగా ఉన్నదని ఆగ్రహించారు. నాణ్యమైన విధ్య విధ్యార్దులకు అందించాలని ఆదేశించారు.

# అవినీతి అక్రమాలు, అన్యాయాలను వెలికి తీయాలి

## ఆస్తులు స్వాధీనం.. చేసుకుని కఠినంగా శిక్షించాలి

## మట్టిమనిషి పాండురంగారావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రమయ్యాకఅధికారంలో కొచ్చిన కెసిఆర్, బిఆర్ఎస్నేతలు అనేక అక్రమాలకు అవినీతి దుర్మార్గలకు పాల్పడ్డారన్నారని తెలంగాణ మట్టిమనిషి పాండురంగారావు ఆరోపించారు. సోషల్ మీడియాలో శుక్రవారం ఆరోపణలు వైరల్ చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి పవర్ ప్లాంట్లో అడుగడుగునా అక్రమాలు జరిగాయన్నారు. భూసేకరణ, పరిహారం, పనుల కేటాయింపు అన్నింటా అక్రమాలు జరిగాయన్నారు. రాష్ట్ర మంతాఅధికార పార్టీ అక్రమాలకు పాల్పడితే ఇక్కడ ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీతో కుమ్మకై భారీ మోసాలకు



అక్రమాలకు పాల్పడిందన్నారు. ముఖ్యనా యకుల అనుచరులు, బందువులు అనేక దోపిడీలు కొనసాగించారు. ఓ నాయకుడి కులానికి సంబంధించిన ఉన్నత స్థాయి పోలీస్ అధికారి మిర్యాలగూడ పాత పోలిస్టేషన్ కలప అమ్ముకున్నాడని ఎన్ని పిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. అదే కులానికి చెందిన తహసీల్దార్ దామరచర్ల మిర్యాలగూడలో అనేక అక్రమాలకు పాల్గొన్నాడు ఇక్కడ అదే తంతు జరిగిందన్నారు. అదే కులానికి చెందిన ఇంకొ ద్వితీయ శ్రేణి పోలీస్ అధికారి అతని అనుచరుడు ముఖ్య నాయకుడి బినామి వీడొక వలస దళారి కలిసి, యాదాద్రి పవర్ ప్లాంట్లో ప్రభుత్వ భూములు అక్రమ%శీ%గా రాయించుకుని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందారన్నారు. ప్రభుత్వనికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే నియోజక వర్గం లో జరిగిన అన్ని అక్రమాలపై విచారణ జరిపి నాయకులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని శిక్షలు విధించాలన్నారు. ప్రభుత్వం గత పాలకులు చేసిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోకుంటే. గత పాలకుల అవినీతి అక్రమాలలో బాగ స్వామిగా భావించి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతామన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో జరిగిన, నియోజక వర్గంలో జరిగినఅక్రమాలపై విచారణ జరిపి బాధ్యులకు శిక్షలు వేసి డబ్బులు ఆస్తులు తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.

# పాంపాటి వీరయ్య మృతి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంఅందించిన సర్పంచ్ మంగ యాదయ్య



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్దుడు పాంపాటి వీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. పాంపాటి వీరయ్య మృతదేహాన్నిగ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదయ్య, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్ తదితరులు సందర్శించినివాళు లర్పించి కుటుంబసభ ్యులకుపరా మర్శించిప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి సర్పంచ్ మంగ యాదయ్య రూ. 5వేలు ఆర్థిక సహాయం తోపుచర్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్దుడు పాంపాటి వీరయ్య మృతి చెందడ ంజరిగింది.మృతునికుటుంబానికి గ్రామ పంచాయితీ సర్పంచ్ ంగయాదగి రిరూ.5వేల ంనగదుఆర్థికస హాయం అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచా యితీ వార్డు సభ్యులు షేక్ రహిమత్ బీ, బొప్పని లక్ష్మయ్య,రాచూరి యాదగిరి, పాంపాటి వెంకటయ్య, పాంపాటి శంకర్,పాంపాటి కిషన్ , పాంపాటి నాగరాజు, నాగరాజు, పాంపాటి ఆంజనేయులు, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



**చేర్యాల జనవరి 19 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కళ్యాణం పరుశరాములు ఇటీవల మరణించినందున, శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఎండి హైమద్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు భూమని బాలరాజు, గణపురం వెంకటేష్, జంగిటి ఆర్య, శ్రీనివాస్, ఎండి గోరు ,ఎండి మౌలానా, కడారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్ చేసిన నర్సంపేట పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నర్సంపేట, ఖానాపురం మండలాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడిన ముఠాను అరెస్టు చేసిన పోలీసులు.ముగ్గురు ఇళ్లలో చోరి చేసిన సొత్తు రూ. 5 లక్షలు స్వాధీనం. మదిపెద్ది వినయ్, బాదం సాయి కుమార్, గొటకుల నవీన్ లను రిమాండ్ కు తరలించారు.. కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్న సీఐలు రవికుమార్, కిషన్, ఎస్సైలు, సిబ్బందిని అభినందించిన డీసీపీ. రవీందర్ లు పాల్గొన్నారు.



# దళిత బంధు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

పార్టీల మధ్య ఉన్న వైషమ్యాలు దళితులపై రుద్దవద్దు.

తక్షణమే గ్రౌండింగ్ ప్రారంబించాలి.

దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి.

మిగతా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పుడు దళిత బందును ఎందుకు అమలు చేయరు.?

లేనియెడల రాష్ట్ర స్థాయి ఉద్యమంగా మల్చుతాం.

దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడగు నాగార్జున.

అక్షిత న్యూస్ నల్గొండ,మాడుగుల పల్లి :

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు పేదరిక రేఖకు దిగువన ఉన్న దళితులను దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడగు నాగార్జున,తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళిత బంధు ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్ తో శుక్రవారం శాలిగౌరారం మండలానికి సంబంధించి దళిత బందుకు ఎంపికైన 270 మంది దళిత బందు బాధితులతో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించడం జరిగింది.దళిత బంధు ప్రక్రియను వేగవంతం చేయాలి. దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడుగు నాగార్జునఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడుతూ బేష జాలాలకు పోకుండా,పార్టీల మధ్యన ఉన్న వైశ్యమాలను పక్కకు పెట్టి దళిత బందుకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు గ్రౌండ్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు.నల్లగొండ నియోజకవర్గం లోని 1050 మందినకి ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగిందని,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలి గౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మంది ని దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని వారన్నారు.గ్రామ కార్యదర్శుల,ఎంపీడీవోల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు.ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది.ఎన్నికల కోడ్ ముగిసి



నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది.ఐనా మాకు రావాల్సిన దళిత బంధు నిధులను రీలిజ్ చేయలేదన్నారు..కావునా నిధులను మంజూరు చేయుటకు వేగవంతం గా గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయాలని కోరారు. దళిత బంధు పథకం విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి అని అన్నారు. అనంతరం పందుల సైదులు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డిసెంబర్ లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు ఏ విధంగా అయితే కొనసాగిస్తుందో అదే తరహాలో దళిత బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలను కొనసాగిస్తూ ఒక దళిత బంధు పథకం విషయమంలో ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో స్పష్టం చేయాలన్నారు.దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడానికి ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను అగ్గిపాలు చేయకుండా ఎక్కడనైతే ప్రక్రియ ఆగిపోయిందో అక్కడనుండి పున ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 12 లక్షల రూపాయలను దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు చేసి వారి ఆదరాభిమానాలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల దళిత బహుజన సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని దళిత బంధు బాధితుల ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి ఉద్యమంగా మలుచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దర్శనం రాంబాబు,మామిడి రమేష్,ఏర్పుల నరెంధర్ , పోతే పాక నవీన్ ,బడుపుల శంకర్,మామిడి యాకూబ్, అద్దంకి రవీందర్,రాచకొండ గణేష్,మాచర్ల వెంకట్ ,ఈర్ల కిరణ్,దేగాల ఏలీష ,మాగి రవి ,పులిగిల్ల శంకర్,పనికర కమలాకర్,గుండ్లపల్లీ రవి,బందేల ఉదయ,తోటకూరి వంశీ,నక్క నరేష్,రావీ ,సురేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఈ రోజు తెల్లవారుజామున సమయంలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లి వైపు నుండి ప్రజాపంపిణీ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నది. అని సమాచారం మేరకు పొనుగోడు క్రాస్ రోడ్ లో వాహన తనిఖీ చేస్తుండగా ఒక డిసిఎం వాహనం అనుమానస్పదంగా రాగా దానిని ఆపి తనిఖీ చేయగా దానిలో 24 క్వింటాల ప్రజాపంపిణీ బియ్యం ను పట్టుబడి చేసి అట్టి డిసిఎం వాహనం డ్రైవరు జిల్లపల్లి సంజీవపై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది అని యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపినారు. ఇట్టి తనిఖీలో యస్ ఐ తో పాటుగా సిబ్బంది నగేష్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం



అక్షిత న్యూస్ మాడుగులపల్లి:

పంచాయతీ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 రద్దు చేయాలని పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని కోరుతూ శుక్రవారం మాడుగులపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి 28 గ్రామపంచాయతీలకు సంబంధించి పంచాయతీ కార్మికులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు వినతి పత్రం అందజేసిన వారిలో మండల పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, వెంకన్న, శ్రీను, జానయ్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శివ నందన కాంప్లెక్స్, వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఆలయ చైర్మన్

చేర్యాల,కొమురవెల్లి జనవరి 19 అక్షిత ప్రతినిధి:

కొమరవెల్లి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 16 రూముల సత్రం( శివసదనం కాంప్లెక్స్) ను మరియు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ప్లాంటును ప్రారంభించిన కొమురవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# వేమన జయంతి ఉత్సవాలు బచ్చన్నపేట ఆదర్శ పాఠశాల...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చలపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలో సామాజిక చైతన్య దీప్తి, ప్రజాకవి వేమన జయంతి సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లాలో వేమన ఫౌండేషన్,అనంతపురం వారి ఆధ్వర్యంలో శ్రీ అప్పిరెడ్డి హరినాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో వేమన పద్య పఠన పోటీలలో పాల్గొని బహుమతి పొందిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు,పుస్తకాలు బహుమతులుగా అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె.కృష్ణవేణి , తెలుగు ఉపాధ్యాయులు శ్రీ స్వర్గం నర్సింహులు , శ్రీ మీసాల సుధాకర్ , శ్రీమతి పర్వీన్ , ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో తెలుగు భాష పట్ల అభిరుచిని కలిగించడం,నైతిక విలువలు పెంపొందించడం, వేమన పద్యాలలోని గొప్పదనాన్ని తెలియజేయడం కోసం వేమన పద్య పఠన పోటీలు నిర్వహించేందుకు అవకాశం ఇచ్చి,మా విద్యార్థుల కోసం పతకాలు,ప్రశంసా పత్రాలు,పుస్తకాలు పంపించిన వేమన ఫౌండేషన్,అనంతపురం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.



# సర్పంచులపై కేటిఆర్ ది కపట ప్రేమ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

సర్పంచులపై కేటిఆర్ ది కపట ప్రేమని కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ ఆరోపించారు.ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో మీడీయా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు రాక బాధపడుతున్నారని వారికి తాను గోంతుకై పోరాడుతానని చెప్పడం హాస్యస్పదమని విమర్శించారు.సర్పంచ్ పెండింగ్ బిల్లులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు.పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పాలకులు సర్పంచులకు చెసింది ఎమిటని ప్రశ్నించారు. కేటిఆర్ కు నిజంగా సర్పంచుల సమస్యలపై ప్రేమ ఉంటే పది సంవత్సరాలలో అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఎందుకు ఆత్మ హత్య చేసుకుంటారని ప్రశ్నించారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నాశనం చేసిన కేటిఆర్ సర్పంచుల బాధల గూర్చి మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. సర్పంచుల సమస్యలపై పోరాటం చేస్తామని కేటిఆర్ చెప్పడం సిగ్గు చేటని అన్నారు.



# రైస్ ఇండస్ట్రీపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

**అక్షిత, చిట్యాల :**

చిట్యాల పట్టణ శివారులోనీ వట్టిమర్తి గ్రామంలో గల హనుమాన్ రైస్ ఇండస్ట్రీ నుండి విడుదల అవుతున్న కలుషిత వ్యర్థ జలాలను వాయిళ్ళబాయి కుంటలోకి పంపుతున్న మిల్లు యాజమాన్యంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వాయిల్లబాయి కుంటను పరిశీలించారు. ఈ కుంటలోకి హనుమాన్ రైస్ ఇండస్ట్రీ నుండి వ్యర్థ జలాలు కుంటలో కి రావడం వల్ల నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని, ఈ కలుషిత నీరు తాగిన పశువులు, గొర్రెలు మేకలు అనేక జబ్బుల భారిన పడి మరణిస్తున్నాయని ఆయన అన్నారు. దీనిపై స్థానిక ఎమ్మార్వో, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి మిల్లు యాజమాన్యం పై చర్యలు తీసుకొవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ



పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోలుగూరి లింగయ్య, సీనియర్ నాయకులు దేశగాని బాలరాజు, మేకల బిక్షం, కురావుల ఉన్నారు..

# ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కె.శశాంక



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనంలోని సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ మిల్లింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కె.శశాంక పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. సిఎంఆర్ ప్రక్రియ పై పౌర సరఫరాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఇంకనూ జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న మిల్లర్ల నుండి త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఇతర మిల్లులకు కేటాయింపు చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి మనోహర్ రాథోడ్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ విజయలక్ష్మి, మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త దొమ్మటలో ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతల పంపిణి

**చేర్యాల జనవరి 19 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కొత్త దొమ్మాట గ్రామంలో అయోధ్య రామమందిరం అక్షింతలను సామాజిక సేవా కార్యకర్త కొలిపాక భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు న కొత్త దొమ్మటగ్రామంలో ఇంటింటికి తిరిగి శ్రీరామ్ అక్షింతలను పంపిణి చేశారు. ఈ నెల 22వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేతులమీదుగా అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య



రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డప్పు చప్పుడులతో, పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణి చేశారు. శ్రీరాముడి విగ్రహప్రతిష్ఠనుపురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలువెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొంటి రెక్కల బిక్షపతి,రేకులపల్లి విజయలక్ష్మి, కొలిపాక తిరు పతి, కొలిపాక నర్సింలు, శెట్టి ప్రశాంత్, కర్క భూపతిరెడ్డి, చింతల రాములు మరియు పంతులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కోర్టులో మర్డర్ కేస్ కొట్టివేత...!

## జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్...!!

**జనగామ, :అక్షిత ప్రతినిధి**

జనగామ జిల్లా కోర్టు లో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మంచాల రవీందర్ లీగలైడ్ డిఫెన్స్ కౌన్సిల్ తరపున వాదించిన



సెషన్స్ కేసునెంబర్ : 238 /2021 ను జిల్లా జడ్జి గౌరవ డి. రవీందర్ శర్మ కేసును కొట్టివేశారు . వివరాల్లోకి వెళితే తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితునికి న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనందున, నిందితుని తరపున జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నియమించిన న్యాయవాది మంచాల రవీందర్ నిందితుని తరపున వాదించారుమర్డర్ కేసుకొట్టి వేశారు....

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు ....

కోదాడ రూరల్ అక్షిత న్యూస్ ప్రతినిధి శివ జనవరి 19 : సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ శ్రీ మేక నాగేశ్వరరావు , కోదాడ డి.ఎస్.పి ప్రకాష్ , రూరల్ సీఐ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై వెంకటేశ్వరరావు , నెమలిపురి గురుకుల కళాశాలలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా,డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం, పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లల పైన సోషల్ మీడియా ప్రభావం మరియు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థిని, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి కోదాడ రూరల్ ఏఎస్సై వెంకటేశ్వరరావు , గురుకుల కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశం , హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, కానిస్టేబుల్ సురేష్, నరేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి,నాగార్జున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కొన్నేలో.. దుర్గామాత ఉత్సవాలు..

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్ని గ్రామం లో శని, ఆదివారల్లో కొన్నే గ్రామంలో దుర్గామాత ప్రథమ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం పెద్దమ్మ కు, ఇతర గ్రామదేవతలకు బోనాలు, సాయంత్రం 6 గంటలకు దుర్గామత కు బోనాలు సమర్పించడం, అనంతరం దుబ్బుల పూజారులచే అమ్మవారి కళ్యాణం, అమ్మవారి కథ చెప్పుట, ఆదివారం ఉదయం గావుపట్టుట, వనభోజనాలకు వెళ్లడం కార్యక్రమాలు ఉంటాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి

**కొడంగల్ ,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని కోసిగిలో ఉన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి వీర మల్లేష్ అర్జున్ వినతి పత్రం అందజేశారు కోచింగ్ లో మెడికల్ ఫార్మసీ నార్సింగ్



కళాశాలలను ఏర్పాటుకు కృషి చేయాలని ప్రస్తుతం పాలిటెక్నికల్ కళాశాలను అప్డేట్ చేస్తూ ఇంజనీరింగ్ హెూదా కల్పిస్తున్నారు స్టడీ సర్కిల్ సెంటర్ పోటీ పరీక్షలకు సన్నద్ధ%శ% కావడానికి పుస్తకాలు వసతి ఏర్పాటు చేయాలని కోరారు.

# కేంద్ర లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి




**సూర్యాపేట/అక్షిత ప్రతినిధి:**

కార్మిక,కర్షక వర్గం ఐక్యమై కేంద్రంలో బిజెపిని గద్దెకించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోనిమల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక ఐక్యత జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు.అదేవిధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్టే తీసుకొని మళ్లీ వాటి అమలకు ప్రయత్నంకొనసాగిస్తుందనిఆరోపించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేటు కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు. ఒకవైపు కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తూ మరోవైపు ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ప్రజల మధ్య కులాలు , మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని అందులో భాగంగానే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను , ఇబ్బందులను పక్కదారి పట్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ఇంకా పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిర ప్రతిష్ట పేరుతో ముందుకు వస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించమే కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు , రైతు సంఘాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలోజనవరి 26నజిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, మోటార్ సైకిల్, ఆటోల ర్యాలీ, ఫిబ్రవరి 16 న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక,కర్షక ఐక్యత చాటి కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు అధ్యక్ష వర్గంగా వ్యవహరించినఈ సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టిపల్లి సైదులు,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిదండ వెంకటరెడ్డి,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్చెరుకు ఏకలక్ష్మి,రైతు సంఘం జిల్లా నాయకురాలుకొప్పుల రజిత,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పల్లె వెంకట్ రెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ,మందడి రాంరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, గుమ్మడవెల్లి ఉప్పలయ్య,పులుసు సత్యం,సిరికొండ శ్రీను,పోషణ బోయిన హుస్సేన్, గుంజ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, సిఐటియు జిల్లా నాయకులువట్టెపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

## యుటిఎఫ్ మండల అధ్యక్షులు సాల్వాల నరసింహ



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

టీఎస్ యుటిఎఫ్ యాచారం మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ వాల్ క్యాలెండరు ,స్టిక్కర్ క్యాలండర్, డైరీ ఆవిష్కరణ గున్గల్ మోడల్ స్కూల్లో చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కు స్టిక్కర్ క్యాలెండర్ దాత మండల భాషయ్య ధర్మన్నగూడెం సర్పంచ్ , అలాగే మండల ఎమ్మెన్వో పాండురంగారెడ్డి జడ్పీహెచ్ఎస్ గున్గల్ గున్ గల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్, జిల్లా కౌన్సిలర్ మోతిలాల్, మల్లేష్, మోహన్,అనురాధ మండల్ అధ్యక్ష కార్యదర్శులు సాల్వాలా నరసింహ, అంజయ్య, ఉపాధ్యక్షులు ధనరాజ్, మండల గౌరవ అధ్యక్షులు కే జంగయ్య,మండల కోశాధికారి జంగయ్య, జిల్లా వివోటి కన్వీనర్ మండల వెంకటేష్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు టి యాదయ్య, మండల కార్యదర్శి సంజయ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి కాంప్లెక్స్ స్పోర్ట్స్ కన్వీనర్ రాథోడ్, మండల కార్యదర్శి కృష్ణవేణి పాల్గొన్నారు. శుక్రవారం రోజు వివిధ పాఠశాలలో క్యాలెండర్లు వేయడం జరిగింది. అందులో జడ్పిహెచ్ఎస్ యాచారం, కురమిద్ద, మేడిపల్లి, జడ్పీహెచ్ఎస్ నంది వనపర్తి, అలాగే వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు సలవాల నరసింహ మాట్లాడుతూ వెంటనే నూతన ప్రభుత్వం ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు సిపిఎస్ ను రద్దు చేయాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని. అలాగే ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు చేయాలని కోరడమైనది. ఇంకా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను వెంటనే నియమించాలి అని అన్నారు.

# 21న సిపిఐ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ సమావేశం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

రానున్న పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిపిఐ సన్నద్ధమవుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏర్పడిన ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక స్థానాన్ని సిపిఐ కోరుతున్నదని, అందులో వరంగల్ పార్లమెంటు స్థానాన్ని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఈ నెల 21న ఉదయం 11 గంటలకు హనుమకొండలోని హరిత హోటల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉండి కార్పొరేట్, పెట్టుబడి దారీ వర్గాలకు మేలు చేసిందే కప్ప పేదలకు, మద్యతరగతి వర్గాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు ఎన్నికలలో ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## -ఆసుపత్రిని అందరం కలిసి బాగుచేసుకుందాం

## -వైద్య సిబ్బంది పనితీరు పై ఆరా

## -ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించడంలో అలసత్వం చేయవద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు..ఆసుపత్రిలో కలియ తిరిగి అన్ని విభాగాలను క్షుణ్నంగా పరిశీలిం చారు..అక్కడ రోగులతో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరెంటెండ్ అనురాధతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య పనితీరుపై ఆరా పై తీశారు. అనంతరం ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ముందుకు సాగారు. ముందుగా 6 సంవత్సరాల నుంచి సిటీ స్కాన్ పనిచేయడం లేదని ఎమ్మెల్యే పల్లా తెలుసుకున్నారు. ఎందుకు పనిచేయడం లేదు..ఎప్పటి నుంచి పనిచేయడం లేదని అధికారులను అడిగారు..ఆ తర్వాత పాయిజన్ విభాగం, మైనర్ ఆపరేషన్ థియేటర్,ఎమర్జెన్సీ విభాగం జనరల్ సర్జికల్, ఓపి ఎన్ సి డి క్లినిక్, మానసిక వైద్య ఓపి గది, ఛాతి వైద్యని ఓపి, పిజియోథేరిపి గది, తదితర ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు.. అనంతరం ఆయా విభాగాల్లోని సమస్యలపై అధికారులతో చర్చించారు. -అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా ఆసుపత్రిని సందర్శించడం జరిగింది..వైద్య సౌకర్యాలు అందుతున్నాయా లేదా?..పరికరాలు పనిచేస్తున్నాయా లేదా..?టెస్ట్ లు సరిగ్గా చేస్తున్నారా లేదా తదితర అన్ని విభాగాలను మెడికల్ సిబ్బంది తో పరిశీలించడం జరిగిందన్నారు..అసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సకాలంలో ఆసుపత్రికి హజరు కావాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.రెండు హాస్పిటల్ దగ్గర ఉండడం తదితర వైద్య చికిత్స విషయంలో రవాణా సౌకర్యాలు సరిగ్గా లేవని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యులు పనిచేయాలని కోరారు..ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం జరిగాలని. అప్పుడే రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతారని అన్నారు. అందులో భాగంగా కచ్చితంగా వచ్చే రోజుల్లో ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# పట్నంలో కాంగ్రెస్ గెలుపుకు మలిదశ ఉద్యమకారుల పాత్ర కీలకం..బోసు పల్లి వీరేష్ కుమార్

## 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన ఉద్యమకారులు

## ఉద్యమకారులను గౌరవించి, పట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకు ఇవ్వాలని మల్రెడ్డి రంగారెడ్డికి విజ్ఞప్తి



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపుకు మొదటిగా మలి దశ ఉద్యమకారుల పాత్ర కీలకమైందని ఉద్యమకారుడు బోసు పల్లి వీరేష్ కుమార్ వ్యాఖ్యానించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉద్యమం చేసి పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన ఉద్యమకారులు మల్ రెడ్డి రంగారెడ్డి ని శు క్రవారం రోజు తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు తెలియజేయడం జరిగింది.మలిదశ ఉద్యమ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్ మాట్లాడుతూ తన ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు న్యాయం చేస్తానని చెప్పి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మోసం చేశారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేశానని ముందుగా వరుసలో తనకు పార్టీ పదవులు , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి ఉద్యమ నాయకులను గౌరవించాలని స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జనిగే విష్ణువర్ధన్,కన్వీనర్ గురిజని వెంకటేష్ గౌడ్,సెక్రెటరీ నరేందర్ గౌడ్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కో%శీ%తం యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్యాల శ్యామల,తొర్రూరు గ్రామ శాఖ అధ్యక్షులు అందేకర్ బాబూలాల్,ఇంజపూర్ గ్రామ ప్రధాన కార్యదర్శి మల్లెల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

హస్తినపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ కాలనీ నందు జరుగుతున్న ఎస్.ఎన్.డి.పీ. పనులను అధికారులు మరియు స్థానిక నాయకులు ,కాలనీ వాసులచే కలిసి సమస్యాత్మకంగా ఉన్న ప్రదేశం



నందు పరిశీలించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హస్తినపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ కాలనీ నందు జరుగుతున్న ఎస్.ఎన్.డి.పీ. పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి కాలనీ నందు ఎస్.ఎన్.డి.పీ.పనులను ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.అయితే అట్టి పనుల్లో బాగంగా డ్రైన్ పనులకు ప్రస్తుతం ఉన్న స్టలంలో ఉన్న స్థలం దొరకకపోవడంతో పక్కన ఉన్న ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి కొంత స్థలం ఇవ్వడానికి అంగీకారం తీసుకోవడం జరిగింది.అట్టి పనుల్లో బాగంగా 45 డిగ్రీల కోణంలో తీసుకొనిపోవడం సాధ్యం కాదని,90 డిగ్రీల కోణంలో తీసుకుంటమని అధికారులు చెప్పడంతో శుక్రవారం సుధీర్ రెడ్డి అట్టి ప్రదేశంలో పర్యటించి 90 డిగ్రీల కోణంలో తీసుకొనిపోతే చాలా ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతాయి అని తెలిపారు. 45 డిగ్రీల కోణంలో తీసుకొనిపోవాలని అధికారులను ఆదేశించారు.దానికి అనుగుణంగా అక్కడ రోడ్డు మీద విద్యుత్ స్తంభం పక్కకు జరిపి 45 డిగ్రీల కోణంలో పనులు చేయవచ్చు అని తెలిపారు.దానికి కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.పనులు పెండింగ్ పెట్టకుండా త్వరత్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి ,శ్రీనివాస్ నాయక్,రఘుమరెడ్డి, శివారెడ్డి,నాగిరెడ్డి, సయ్యద్,మనలం అధికారులు ఎస్.ఎన్.డి.పీ.ఈ. ఈ.కృష్ణయ్య,కిరణ్,సాగర్,ఎలక్ట్రిక్ అధికారులు విజయ్ కుమార్, రాంచందర్,జీ .హెచ్.ఎం.సీ. అధికారులురవీందర్ రెడ్డి, హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీఎస్ పై అవగాహన సదస్సు..!

## జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. సుహాసిని, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ టీ. మహేంద్ర...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆదాయ పన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ టీ. మహేంద్ర అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదాయ పన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటర్న్ల దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖ జిల్లా ఇంఛార్జి అధికారి మాధవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్స్ సమయానికి ఫైల్ చేయాలని సూచించారు. లేదంటే 200 రూపాయలు పెనాల్టీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీవో పి.నరసింహా రెడ్డి, ఏటీవో రాజేంద్ర కుమార్, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ గీత, ఎస్టీవో కె . శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని అన్ని శాఖల డీడీవోలతో పాటు ట్రెజరరీ, పాల్గొన్నారు.

# అక్షిత పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసిల్దార్: రాజేశ్వరరావు

చేర్యాల,జనవరి 19 అక్షిత ప్రతినిధి: అక్షిత జాతీయ దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్ను శుక్రవారం చేర్యాల మండల కార్యాలయంలో తహసిల్దార్ రాజేశ్వరరావు, చేర్యాల అక్షిత ప్రతినిధి తాడెం యాదగిరి, జనగామ అక్షిత ప్రతినిధి వనమైన వెంకటేష్ గౌడ్ తో కలిసి అక్షిత క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని,నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జి శ్రీధర్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్- హనుమంతు కే. జెండగే







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

అక్షిత జాతీయ దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షిత జాతీయ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముత్యాల రమేష్, వివిధ మండలాల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# అధికారులతో చర్చించి, డిగ్రీ కళాశాల భవనాన్ని రెండు నెలల్లో పూర్తి చేయిస్తా

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి**

నూతనంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు గా ఎన్నికైన మల్రెడ్డి రంగారెడ్డి ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ డాక్టర్ కే ప్రభు, అధ్యాపక బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కళాశాల నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, విద్యార్థుల సమస్యల ను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ ప్రభు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఇందుకు స్పందిస్తూ శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి, కళాశాల భవనాన్ని రెండు నెలల లోపు పూర్తి చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. దీనితో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





## అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు ను అభినం దించిన మున్సిపల్ కమిషనర్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ట సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్విఘ్నంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు నాలుగో రోజు దాతలు కోదాడ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మంత్రిప్రగడ శ్రీధర్ మరియు స్కూల్ విద్యార్థుల సౌజన్యంతో ముఖ్య అతిథి కోదాడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ చేతుల మీదుగా 250 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి ఇరుకుళ్ల చెన్న కేశవరావు, జాయింట్ సెక్రటరీ కాటేపల్లి నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ యాద శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ యాద సుధాకర్, మరియు ట్రస్టు సభ్యులు పుల్లఖండం సాంబశివరావు, గుడుగు%శీ%ట్ల సాయి, పైడిమర్రి రామారావు, ప్రసాద్, మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వైయస్ జగన్మో హన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదలు

**సూర్యాపేటఅక్షితప్రతినిధి:**

మనదేశంలో భారత రాజ్యాంగ పితామహుడు బోధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 206 అడుగుల అతిపెద్ద కాంస్య విగ్రహం ఏర్పాటుచేసి విజయవాడ నడిబొడ్డు లో ఆవిష్కరిస్తున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రముఖ న్యాయవాది మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ అన్నారు.అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడం అంటే అతని జ్ఞానం శక్తి, రాబోయే తరామినికి అందించడం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాలు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు.శుక్రవారం.సూర్యాపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద సమతా సైనిక్ దళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అనుములపురి కృష్ణ ఆధ్వర్యంలో విజయవాడలో ఈరోజు ఆవిష్కరించ బడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కార్యక్రమానికి సంఘీభావంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది బొల్లెద్దు వెంకటరత్నం, మాల మహానాడు న్యాయవాదుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నామా వేణు సమతా సైనిక్ దళ్ జిల్లా సభ్యులు ఎడ్ల కళ్యాణ్, శ్రీను, గట్టు గోపి తదితరులు పాల్గొన్నారు.



# పుడమి వెంచర్ బాధితులకు న్యాయం చేయాలి

**అక్షిత, చిట్యాల**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం లో ఏర్పాటు చేసిన పుడమి వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయిన బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని పిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం పుడమి రియల్ ఎస్టేట్ వెంచర్ ను వివిధ పార్టీలకు చెందిన నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం లోపుడమి రియల్ ఎస్టేట్ పేరిట నలుగురు వైట్ కలర్ నేరస్తులు 21 ఎకరాలలో వెంచర్ను నిర్మించి వెయ్యి మంది బాధితుల నుండి సుమారు 200 కోట్ల రూ.లు వసూలు చేసి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా వారిని మోసం చేసిన విషయంపై జిల్లా ఎస్పీ ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నారబోయిన శ్రీనివాస్ యాదవ్, అరూరి సత్తయ్య, పొకల జోరుం ప్రసాదు పాల్గొన్నారు..

